APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | శనివారం, 11 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 43 | పేజీలు 12 | వెల : 5/-

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్

మోసం చేయడంలో ఇద్దరి జీన్స్ ఒక్కటే..

జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం

పార్టీ నేతల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు

2లో..

## ట్రంప్.. 8 యుద్ధాలు ఆపినా నోబెల్ రాలే!



నోబెల్‌ను ముద్దాడి మురిసిపోదామనుకున్న డొనాల్డ్ ట్రంప్ ఆశలు ఆవిరయ్యాయి. అమెరికా అధ్యక్షుడిగా పదవి చేపట్టినప్పటి నుంచి ప్రచారం చేసుకుంటూ.. బెదిరింపులకు దిగుతూ చేసిన ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరయ్యాయి. ఎనిమిది యుద్ధాలు ఆపానని సోషల్ మీడియాలో ఢంకా బజాయించుకొన్నా.. పలు దేశాలు ఆయనకు మద్దతు తెలిపినా.. నోబెల్ కమిటీ మాత్రం పట్టించుకోలేదు..! ఫిబ్రవరిలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ట్రంప్ మాట్లాడుతూ.. "వారు నాకు నోబెల్ బహుమతి ఇవ్వరు. నేను అర్హుడినైనా నాకు ఎప్పటికీ ఇవ్వరు" అని వాపోయారు. ఆగస్టులో ఉక్రెయిన్, ఐరోపా నేతలతో మాట్లాడుతూ.. "యుద్ధాల్లో మగ్గుతున్న దేశాల మధ్య నేను ఒప్పందాలు చేశాను. అవి ఆరు ఒప్పందాలు. అక్కడ నేను కాల్పుల విరమణ మాత్రమే చేయించలేదు" అని చెప్పి, ఆ మరుసటి రోజే ఆరు కాదు ఏడు అని ట్రంప్ -మిగతా 2లో



## డీజీపీ ఎదుట లొంగిపోయిన ముగ్గురు సీనియర్ మావోయిస్టు లీడర్లు

**హైదరాబాద్(నీలగిరివార్త):** తెలంగాణలో మావోయిస్టుల విషయంలో కీలక పరిణామం చోటుచేసుక ంది. ముగ్గురు తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబర్లు డీజీపీ శివధర్ రెడ్డి లొంగిపోయిన వారిలో 36 సంవత్సరాలుగా అండర్‌గ్రౌండ్‌లో ఉన్న సీనియర్ మావోయిస్టు నాయకుడు కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్‌బీ 35 సంవత్సరాలుగా అండర్‌గ్రౌండ్‌లో ఉన్న మొగిలిచెర్ల వెంకటరాజు అలియాస్ రాజుబీ 21 సంవత్సరాలు అండర్‌గ్రౌండ్‌లో ఉన్న తోడెం గంగా అలియాస్ సోనీ ఉన్నారు.

సిద్దిపేట జిల్లాకు చెందిన వెంకటయ్య, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కింద దక్షిణ బస్తర్ డివిజన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా , కార్యదర్శిగా పనిచేశారు. అతని భార్య కోడి మంజుల అలియాస్ నిర్మల ఏడాది క్రితం వరంగల్‌లో లొంగిపోయారు. వారి లొంగిపోవడం మావోయిస్టు నెట్‌వర్క్‌ను బలహీనపరచడంతో పాటు ఇతర మావోయిస్టులు జీవన స్రవంతిలోకి తిరిగి రావడానికి దోహదపడటంలో మరో అడుగు అని పోలీసు అధికారులు తెలిపారు.



- సర్కార్ ఉత్తర్వులు సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధం
- మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించడానికి వీలులేదు
- పూర్తి స్థాయిలో మెరిట్స్‌లోకి
- ఇప్పుడే వెళ్లడం లేదన్న న్యాయస్థానం
- పెంచిన 17% సీట్లను ఓపెన్ కేటగిరీగా
- పేర్కొని ఎన్నికలు నిర్వహించుకోవచ్చని సూచన
- శుక్రవారం అర్ధరాత్రి తీర్పు కాపీ విడుదల

# స్థానిక పోరుపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు సూచన

## ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 9,41,42 నిలిపివేత

***హైదరాబాద్,నీలగిరి వార్త:*** *బీసీ రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ని హైకోర్టు సీజే ధర్మాసనం నిలిపివేసింది. దీంతో పాటు మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికలు సంబంధించి పంచాయతీ రాజ్ చట్టం%-%2018లో రిజర్వేషన్లను మారుస్తూ సెప్టెంబర్ 26న జారీ చేసిన జీవో నంబర్ 41, 42పై కూడా స్టే విధించింది. ప్రస్తుతానికి తాము పూర్తిస్థాయిలో మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని తెలిపింది. వికాస్ కిషన్‌రావ్ గవాలీ కేసులో సుప్రీంకోర్టు రిజర్వేషన్లు 50 శాతానికి మించవద్దని నిర్దేశించిందని, దీన్ని పాటించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వ్యాఖ్యానించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోలను ఈ కోర్టు నిలిపివేసినందున, రాష్ట్ర ఎన్నికల సంఘం పెంచిన 17 శాతం సీట్లను ఓపెన్ కేటగిరీ సీట్లుగా నోటిపై చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవచ్చని తేల్చిచెప్పింది. ఈ మేరకు శుక్రవారం అర్ధరాత్రి తీర్పు కాపీని విడుదల చేసింది.*

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినందున ప్రక్రియలో జోక్యం చేసుకోవద్దన్న వాదనలు తమ ముందుకు వచ్చాయని.. వాదనలు ప్రాథమిక దశలోనే ఉన్నం దున.. గతంలో రాహుల్ రమేశ్‌వాఘ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆధారపడుతున్నామని చెప్పింది. రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం ట్రిపుల్ టెస్ట్‌ను పాటించపోతే, స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసే పరిస్థితి లేకుండా, పెంచిన దామాషా సీట్లను ఓపెన్ కేటగిరీ సీట్లుగా నోటిఫై చేసి ఎన్నికలు నిర్వహించాలని ఈసీకి సూచించింది. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవాలని, స్థానిక ఎన్నికల ప్రక్రియను నిలిపివేయాలని ఈ కోర్టు భావించడం లేదని చెప్పింది. రిజర్వేషన్ల పెంపు జీవోను నిలిపివేసినందున ఆ మేరకు మార్పు మాత్రమే సూచిస్తున్నామని స్పష్టం చేసింది.

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు!

### స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలుకు ప్రభుత్వం సన్నాహాలు

### కేవియట్ దాఖలు చేసిన పిటిషనర్లు



**హైదరాబాద్,నీలగిరి వార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42% రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకో ర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయిం చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించినట్లు సమా చారం. హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసి ఎన్నికల నిర్వహణకు అనుమ తించాలని కోరనుంది. ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ల స్వీకరణ కూడా ప్రారంభమైన ందున ఇందులో హైకోర్టు జోక్యం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో వాదించ నుంది. సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా జనాభా గణాంకాలపై సర్వే నిర్వహించి, బీసీ జనాభా 57.6% ఉన్నందున 42% రిజర్వేష న్‌లు కల్పించామని, దీనికి అనుగుణంగా రిజర్వేషన్‌ల పరిమితిని సవరిస్తూ చట్టం తీసుకువచ్చిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకె ళ్లనుంది. హైకోర్టు తీర్పు కాపీ సోమవారం లోగా అందవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అది రాకపోయినా.,. మినహాయింపు కోరుతూ అత్యవసరంగా స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచా రణ చేపట్టాలని సుప్రీంకోర్టును కోరే అవకా శాలున్నాయి. మరోవైపు.. రిజర్వేషన్‌ల జీవో 9ను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన బి.మాధవరెడ్డి, మరొకరు సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేశారు. రిజర్వేషన్‌లకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎవరైనా అప్పీలు దాఖలు చేస్తే.. తమ వాదన వినకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వరాదని అభ్యర్థించారు.



## బడుల్లో అల్పాహారం!

### వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు..

**హైదరాబాద్,నీలగిరి వార్త:** రాష్ట్రంలో వచ్చే విద్యాసంవ త్సరం జూన్ నుంచి అన్ని ప్రభుత్వ పాఠశా లల్లో పిల్లలకు ఉదయం అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) ఇవ్వనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ తాజాగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేసింది. గత నెలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెన్నైలో ఓ కార్య క్రమంలో పాల్గొన్న సందర్భంగా తమిళ నాడు తరహాలోనే తెలంగాణలోనూ వచ్చేఏ డాది నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలుచే స్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. వ్యయం, నిర్వహణ తదితర అంశాలపై పాఠశాల విద్యాశాఖ అధికారులు నివేదిక రూపొందించారు.

02

## మరియా కోరీనాను వరించిన నోబెల్ శాంతి

**ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటంతో పురస్కారం**

**ట్రంప్ శాంతి ఆశలు గల్లంతు**

**స్వీడన్:** ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి 2025 మరియా కొరీనా మచాడోను వరించింది. ఈ విషయాన్ని నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. వెనెజువెలాకు చెందిన మరియా కొరీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడినందుకు గానూ ఈ పురస్కారం లభించింది. అయితే, ఈ అత్యున్నత పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ -మిగతా 2లో



## కొట్లాడడమే జాగృతి లక్ష్యం

ఇచ్చిన హామీల కోసం ప్రభుత్వంతో పోరాటం..



జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపు - 2లో



## ప్రశ్నల ప్రవాహం అతడు..

**రాజ్యాధికారం కోసం రాజకీయ మార్గంలో అనేక ఒడిదుడుకులను చవిచూస్తూ ఎదురు దెబ్బలు తట్టుకుంటూ ఆరోపణలు, విమర్శలను చిరునవ్వుతో దాటుతున్న ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అంటే మాజీ ఐపీఎస్ అధికారి గానో లేక విద్య వ్యవస్థలో పెను విప్లవం సృష్టించిన విద్యార్థుల ప్రియ నేస్తంగా కనిపించే మాజీ గురుకుల పాఠశాలల సెక్రటరీ ప్రవీణ్ కుమార్ ప్రస్తుతం సామాజిక ఆర్థిక రాజకీయ ప్రశ్నలతో పలువురి గుండెలో దడా పుట్టిస్తున్నారు అంటే అవునని అంటున్నారు సిర్పూర్ నియోజకవర్గం ప్రజలు. 1995 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి రేపల్లె శివ ప్రవీణ్ కుమార్ ఉరఫ్ ఆర్.ఎస్. ప్రవీణ్ అంటే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితం. సింగరేణి బొగ్గు గనుల్లో పుట్టిన అగ్గి సెగల విప్లవల నుండి నాటు బాంబులు వేట కొడవలిల ఫ్యాక్షన్ రాజకీయాలకు, ఆకు రౌడీలు, చాకు రౌడీలు విది రౌడీల విచ్చలవిడి స్వైరవిహారాల వరకు చెక్ పెట్టిన చెక్ మెట్ అతడు. ఉన్నత హెూదాలో సేవలు అందించి కొందరి హృదయాలలో మహెూన్నత గొప్ప వ్యక్తిగా నిలిస్తే మరికొందరి హృదయాల్లో కఠినమైన మాజీ పోలీస్ అధికారిగా మార్క్ పెట్టిన తీరు చరిత్రకు సొంతం. రాజకీయ చదరంగంలో అధర్మ యోధులతో ధర్మ మార్గంలో శాంతి, అహింసను ప్రచారం చేస్తూ బీద బిక్కు ప్రజల హక్కుల కోసం పరితపించే ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌తో ముఖాముఖిలో భాగంగా నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ అందిస్తున్న కథనం..**

- 2లో



## బిసి రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బిజెపి

### బిల్లుకు అడ్డుపడిందే బిజెపి అన్న కూనంనేని

**హైదరాబాద్,నీలగిరి వార్త:** బీసీ రిజర్వేషన్ల అంశంలో అసుల దోషి బిజెపి అని సిపిఐ ఆరోపించింది. ఈ బిల్లును తొక్కి పెట్టడంలో బిజెపి పాత్ర ఉందన్నారు. దీనిపై హైకోర్టు స్టే ఇవ్వడంతో భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు సంబరాలు చేసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వారికి కనీసం బాధ కూడా లేదని విమర్శించారు. ఇది ప్రభుత్వంపై ద్వేషమా.. బీసీలపై ప్రేమ లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడారు.

## రూ. 1,100 కోట్ల భూములను రక్షించాం



బంజారాహిల్స్ రోడ్డు నం.10లో ఆక్రమిత భూమిలో నిర్మాణాన్ని పొక్లెయిన్‌తో తొలగిస్తున్న హైడ్రా అధికారులు

### బంజారాహిల్స్‌లో ఐదెకరాల ప్రభుత్వ భూమికి విముక్తి

### మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోనూ ఆక్రమణల కూల్చివేతలు : హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్,నీలగిరి వార్త:** ఆక్రమణదారుల నుంచి హైడ్రా అధికా రులు ప్రభుత్వ భూమిని శుక్రవారం పెద్దఎత్తున స్వాధీ నం చేసుకున్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్డు నం.10లో ఐదు ఎకరాల భూమిని కబ్జా నుంచి విడి పించారు. కేబీఆర్ పార్కు, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ మధ్యలో ఉన్న ఆ భూమి విలువ బహిరంగ మార్కెట్ ధర ప్రకారం రూ.750 కోట్లకుపైగా ఉండొచ్చని అంచనా. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో ఏడున్నర ఎకరాల్లోని ఆక్రమణలనూ హైడ్రా తొలగించింది. మొత్తంగా 12.5 ఎకరాల భూమిని రక్షించామని కమిషనర్ ఏ.వి.రంగనాథ్ వెల్లడించారు. వాటి విలువ బహిరంగ మార్కెట్లో రూ.1,100కోట్లు ఉంటుందన్నారు. బంజా రాహిల్స్ రోడ్డు నం.10లోని 403 సర్వే నంబరులో ఐదెకరాల ప్రభుత్వ భూమి ఉంది. అందులోని 1.2 ఎకరాలను ప్రభుత్వం జలమండలికి కేటాయించింది. ఆ సంస్థ కంచె నిర్మించుకోకపోవ డంతో పార్థసారథి అనే వ్యక్తి రికార్డుల్లో లేని 403/52 సర్వే నంబరుతో పత్రాలను సృష్టించి ఆ భూమిని కబ్జాలోకి తీసుకున్నారు. షేక్‌పేట రెవెన్యూ అధికారులు పలుమార్లు భూమిని స్వాధీనం చేసుకునేందుకు విఫలయత్నం చేశారు. ఆక్రమణదారు అక్కడ ప్రైవేటు -మిగతా 2లో

రాజ్యాధికారం కోసం రాజకీయ మార్గంలో అనేక ఒడిదుడుకులను చవిచూస్తూ ఎదురు దెబ్బలు తట్టుకుంటూ ఆరోపణలు, విమర్శలను చిరునవ్వుతో దాటుతున్న ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అంటే మాజీ ఐపీఎస్ అధికారి గానో లేక విద్య వ్యవస్థలో పెను విప్లవం సృష్టించిన విద్యార్థుల ప్రియ నేస్తంగా కనిపించే మాజీ గురుకుల పాఠశాలల సెక్రటరీ ప్రవీణ్ కుమార్ ప్రస్తుతం సామాజిక ఆర్థిక రాజకీయ ప్రశ్నలతో పలువురి గుండెలో దడా పుట్టిస్తున్నారు అంటే అవునని అంటున్నారు సిర్పూర్ నియోజకవర్గం ప్రజలు. 1995 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి రేపల్లె శివ ప్రవీణ్ కుమార్ ఉరఫ్ ఆర్.ఎస్. ప్రవీణ్ అంటే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితం. సింగరేణి బొగ్గు గనుల్లో పుట్టిన అగ్గి సెగల విప్లవల నుండి నాటు బాంబులు వేట కొడవలిల ఫ్యాక్షన్ రాజకీయాలకు, ఆకు రౌడీలు, చాకు రౌడీలు విది రౌడీల విచ్చలవిడి స్వైరవిహారాల వరకు చెక్ పెట్టిన చెక్ మెట్ అతడు. ఉన్నత హొదాలో సేవలు అందించి కొందరి హృదయాలలో మహోన్నత గొప్ప వ్యక్తిగా నిలిస్తే మరికొందరి హృదయాల్లో కఠినమైన మాజీ పోలీస్ అధికారిగా మార్క్ పెట్టిన తీరు చరిత్రకు సొంతం. రాజకీయ చదరంగంలో అధర్మ యోధులతో ధర్మ మార్గంలో శాంతి, అహింసను ప్రచారం చేస్తూ బీద బిక్కు ప్రజల హక్కుల కోసం పరితపించే ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌తో ముఖాముఖిలో భాగంగా నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ అందిస్తున్న కథనం..



# ప్రశ్నల ప్రవాహం అతడు..



**ప్రశ్న : బీ.ఎస్.పి పార్టీ అధ్యక్షుడి హొదాను త్యాగం చేసి గులాబీ పార్టీకి విధేయుడిగా ఉండటంలో మీరు పొందిన లాభం ఏమిటి ? వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ మీకు టికెట్ ఇవ్వకుంటే ?..**

**ఆర్.ఎస్ :** స్వతంత్రంగా బీ.ఎస్.పి పార్టీలో ఉన్నట్లుగా తెలంగాణకు స్వాతంత్ర్యం తెచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్థాపించిన పార్టీలో అంతర్గత శుద్ధితో అంతరాత్మ సాక్షిగా నేను స్వతంత్రంగానే ఉన్న. ఖరీదైన కార్లు భవంతులు ఆదాయం ఆస్తులు కాదు నా దృష్టిలో లాభం అంటే, లాభం అంటే నా





దృష్టిలో ప్రజల ప్రేమ అభిమానం ఆప్యాయతలే అసలుసిసలైన ఆస్తులు అందుకే నలుబై ఐదు వేలకు పైగా ప్రజలు తమ అమూల్యమైన ఓట్లను ఎంతో గొప్ప నమ్మకంతో నాకు ఆస్తిగా అందించారు అదే నా ఆస్తి. సిర్పూర్ నియోజకవర్గంలో గతంలో పోటీ చేసిన నాయకులు ప్రజలను అంకెలుగా చూసారు ఆది వారికి వ్యక్తిగత లాభాలు. సమాజంలో మనం మన వంతుగా తెచ్చే మార్పు ఆ మార్పు కోసం ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టినప్పుడు వ్యక్తిగతం అనేది ఇక్కడ ఉండదు. జనరల్ నియోజకవర్గంలో నన్ను ఆదరించిన ప్రజల కోసం వారి భవిష్యత్తు కోసం బీ.ఎస్.పి పార్టీ పదవికి రాజీనామా చేసి త్యాగాల పార్టీలో చేరడం జరిగింది. త్యాగాలకు ప్రతిక గులాబీ పార్టీ ఇక్కడ ప్రజల అభివృద్ధి కోసం వారి జీవన విధానంలో మార్పు తేవడం నా లక్ష్యం నా లక్ష్యం తెలిసిన నేత, ఈ ప్రజల హృదయాలను గెలుచుకున్న నాయకుడు కేసీఆర్ నాకు టికెట్ ఇస్తారు నాకు నమ్మకం ఉంది. అదే నమ్మకంతో ముందుకు సాగుతున్న..

**ప్రశ్న : పదేళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్ హయాంలో ప్రత్యేక నిధులు పొందిన సిర్పూర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోకపోవడంలో అంతర్యం ఏమిటి ? వైద్యం అందక మరణాలు సహా అడవి బాటలో పసిబిడ్డల జనన మరణాలు మాట ఏమిటి..**

**ఆర్.ఎస్ :** ప్రత్యేక నిధులు మంజూరు కావడం జరిగింది అనడంలో నిజం లేకపోలేదు. నిధులు ఎలా ఖర్చు జరిగిందో మీరు అధికారంలో ఉన్న వారినో లేక అధికారం కోల్పోయిన వారిని ఈ ప్రశ్నలు అడిగితే మంచి సమాధానం దొరుకుతుంది. ఎందుకంటే ఇక్కడ నిధుల విడుదల వినియోగం వివరాలు ప్రజలకు గ్రామ మండల స్థాయి నాయకులకు తెలియదు. కాంట్రాక్ట్ పనులు, టెండర్లు, మున్సిపాలిటీ లో అర్బన్ అభివృద్ధి పేరిట జరిగిన ఖర్చులు, బినామీ ఏజెన్సీల గురించి చాలామందికి తెలియదు. ఇక్కడ ప్రజలకు తెలిసింది కాలుష్య వాతావరణం, అత్యవసర సమయంలో అనారోగ్య సమస్యలతో వైద్యం అందకపోవడం తెలుసు, వైద్య సదుపాయాలకు నోచుకోక గర్భిణీలు అడవిలో, వాగులో రోడ్డు మీద పసిబిడ్డలను ప్రసవించడం తెలుసు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలం చెందటం బహిర్గతం. అమాయక గిరిజనులు, సామాన్య ప్రజల తరపున నేను ఇవ్వే ప్రశ్నలు అడుగుతున్న.

**ప్రశ్న : కాంగ్రెస్ ప్రభుత్వంలో నూతన పాఠశాలల నిర్మాణాలు జరగటం లేదా ? జిల్లా వ్యాప్తంగా ఖర్చు చేయాల్సిన ఎమ్మెల్సీ ప్రత్యేక నిధులను కేవలం సిర్పూర్ అభివృధికి మాత్రమే వినియోగించడం లేదా ?..**

**ఆర్.ఎస్ :** కాంగ్రెస్ పాలనలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారి వివరాలు పరిశీలించండి. అభం శుభం తెలియని బిడ్డల చావులుకు కారకులు ప్రభుత్వం లోపం అని చెబుతున్న బాధిత కుటుంబాలకు సమాధానం చెప్పలేని ప్రభుత్వం పాలన ఏమి చేస్తుంది అని అడుగుతున్న. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రవేశపెడతా అనడం హామీలకే పరిమితం అయింది. పెద్దఎత్తున ప్రచారం చేసి చివరికి 51 స్కూళ్లకు తగ్గించింది అందులో నిర్మాణం ఎన్ని జరిగాయి ఎన్ని జరుగుతున్నాయి, కనీసం ఇటుకలు కూడా పడని పాఠశాలలు ఎన్ని ఉన్నాయో అసలు ఒక్క పాఠశాల నిర్మాణం కాలేదు. జిల్లా వ్యాప్తంగా విద్యా, వైద్యం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాల్సిన ఎమ్మెల్సీ నిధులను రాజకీయ ఎత్తుగడలతో వినియోగించడం తప్పు అంటున్న. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఎమ్మెల్సీ సిర్పూర్ నియోజకవర్గాన్ని జిల్లా అనుకోవడం అదే భ్రమలో పాలన చేయడం అత్యంత హాస్యాస్పదం..

# బడుల్లో అల్పాహారం!

## వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు..

## ఏటా రూ.400 కోట్లు అవసరమని అంచనా

## ప్రభుత్వానికి విద్యాశాఖప్రతిపాదన



**హైదరాబాద్,నీలగిరి వార్త:** రాష్ట్రంలో వచ్చే విద్యాసంవ త్సరం జూన్ నుంచి అన్ని ప్రభుత్వ పాఠశా లల్లో పిల్లలకు ఉదయం అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) ఇవ్వనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ తాజాగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేసింది. గత నెలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెన్నైలో ఓ కార్య క్రమంలో పాల్గొన్న సందర్భంగా తమిళ నాడు తరహాలోనే తెలంగాణలోనూ వచ్చేఏ డాది నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలుచే స్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. వ్యయం, నిర్వహణ తదితర అంశాలపై పాఠశాల విద్యాశాఖ అధికారులు నివేదిక రూపొందించారు.

- రాష్ట్రంలో దాదాపు 25 వేల పాఠశాలల్లో 17.50 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వారికి ఒక విద్యాసంవత్సరంలో అల్పాహారం అందించడానికి రూ.400 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా వేశారు.
- వారంలో మూడు రోజులు అన్నంతో చేసే పులిహోర, వెజ్ బిర్యానీ, కిచిడీ లాంటివి.. మరో రెండు రోజులు ఉప్మా లాంటివి పెట్టాలని అధికారులు ప్రతిపాదించారు. అల్పాహారం అందజేస్తే విద్యార్థుల నమోదు, హాజరుశాతం కూడా పెరగవచ్చని భావిస్తున్నారు.
- 1-5 తరగతుల విద్యార్థులకు ఒక్కొక్కరికీ రోజుకు రూ.8, 6-10 తరగతులవారికి రూ.12 ఖర్చవుతుందని అంచనా వేశారు. సగటున రోజుకు ఒక విద్యార్థికి రూ.10 అనుకుంటే.. 16 లక్షల మంది హాజరైతే రోజుకు రూ.1.60 కోట్లు ఖర్చవుతుంది. ఏటా 225 రోజులు పాఠశాలలు పనిచేస్తాయి. ఆ ప్రకారం రూ.360 కోట్లు వ్యయమవుతుంది. మధ్యాహ్న భోజనం వండి పెట్టినందుకు వంట కార్మికులకు ప్రస్తుతం నెలకు రూ.3 వేలు చెల్లిస్తున్నారు. అల్పాహారం నేపథ్యంలో మరో రూ.500 పెంచాలన్నది ప్రతిపాదన.
- గ్యాస్ పొయ్యిల కొనుగోలు, వంటపాత్రలు, ఇతర ఖర్చులు కలిపి సంవత్సరానికి రూ.400 కోట్ల వరకు అవుతుందని అంచనా వేశారు.

# బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్

## ప్రజాక్షేత్రంలో పరువు తీసుకుందన్న ఈటెల



**కరీంనగర్,నీలగిరి వార్త:** బీసీల పట్ల కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పరువు తీసుకుందన్నారు. కాంగ్రెస్ ఇంత మూర్ఖంగా వ్యవహరిస్తుందని ఎవరూ అనుకోలేదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి వంచించారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు సలహాలు ఇచ్చింది ఎవరో అర్థం కాలేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ అంశం రాజ్యాంగానికి సంబంధించినదన్నారు. రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే.. ఢిల్లీలో ధర్నా ఎందుకు చేశారో తెలియదన్నారు. కాంగ్రెస్ నేతలు చెంపలేసుకుని.. ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిపించాలని పట్టుబట్టారు. హామీ ఇచ్చే ముందు కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉందో తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లోపు పాత సర్పంచ్‌లకు వెంటనే బిల్లులు చెల్లించాలని ఎంపీ డిమాండ్ చేశారు. 'హుజురాబాద్‌లో బీ ఫామ్స్ నేనే ఇస్తా.. ఇక్కడ నేను 25 ఏళ్లుగా లీడర్‌ను.. నేను కాకుండా బీ ఫామ్స్ ఇంకెవరు ఇస్తారు' అని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ప్రశ్నించారు.

# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్

## మోసం చేయడంలో ఇద్దరి జీన్స్ ఒక్కటే.. జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం

## పార్టీ నేతల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు



**హైదరాబాద్,నీలగిరి వార్త:** బీసీలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గ్రేటర్ పరిధి జిల్లాల సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాజపాతోనే బీసీలకు న్యాయం జరుగుతుందనే నిర్ణయానికి ప్రజలు కూడా వచ్చారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామనే నమ్మకం తమకు ఉందని చెప్పారు. నగరాన్ని ప్రపంచానికే తలమానికంగా మారుస్తామని భారత రాష్ట్ర సమితి గతంలో చెప్పింది.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు పడలేదు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చింది. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయి. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం. ఈ ఉప ఎన్నికలో గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్‌గా ఇవ్వాలి. రేపటి నుంచి కార్యకర్తలు, నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేయాలి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందాన్ని తిప్పికొట్టాలని రామచందర్‌రావు కోరారు.

# ప్చ్.. 8 యుద్ధాలు ఆపినా నోబెల్ రాలే!

-మొదటి పేజీ తరువాయి

సవరించుకున్నారు.

భారత్-పాక్ మధ్య యుద్ధం ఆపానని సెప్టెంబర్‌లో ఓ డిన్నర్ కార్యక్రమంలో చెప్పారు. "ఆ యుద్ధాన్ని ఎలా ఆపానో మీకు తెలుసు. నేను నోబెల్‌కు అర్హుడను. మొత్తం ఏడు యుద్ధాలు ఆపాను" అని ప్రచారాన్ని తీవ్రం చేశారు. నోబెల్ ప్రకటనకు ముందు స్పందిస్తూ.. ఆ అవార్డు నాకు రాకపోతే అమెరికాకు అవమానం అని వ్యాఖ్యలు చేశారు. గాజాలో రెండేళ్లుగా సాగుతున్న యుద్ధాన్ని నిలిపివేసేందుకు ఆయన ప్రకటించిన శాంతి ప్రణాళిక తొలిదశపై ఇజ్రాయెల్-హమాస్ ఒప్పందాలు చేసుకున్న సంగతి తెలిసిందే. నోబెల్ ప్రకటించడానికి మూడు రోజుల ముందు నెతన్యాహు మెడలువంచి సంతకాలు చేయించారు. అంతకుముందు ఆయన ఆపానని చెప్తోన్న యుద్ధాలు.. అర్మేనియా-అజర్‌బైజాన్, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో-రువాండా, ఇజ్రాయెల్-ఇరాన్, ఇండియా-పాకిస్థాన్, కంబోడియా-థాయ్‌లాండ్, ఈజిప్ట్-ఇథియోపియా, సెర్బియా-కొసావో కలిపి సంఖ్య ఎనిమిదికి చేరింది.

### నోబెల్ కమిటీ ఏమందంటే..?

అమెరికా కంటే ఇతరదేశాల గురించి ఎక్కువగా ఆలోచించి, బెదిరించి యుద్ధాలు ఆపినా ట్రంప్‌నకు నోబెల్ దక్కలేదు. ఆయన పేరు మీద వచ్చిన నామినేషన్లు అన్నీ గడువు ముగిసిన తర్వాత వచ్చాయి. జనవరి 31కే ఆ గడువు ముగిసింది. కొన్ని దేశాల నుంచి మద్దతు వచ్చినప్పటికీ నోబెల్ రాకపోవడంపై నార్వే నోబెల్ కమిటీ ఛైర్మన్ జొర్గెన్ వాట్నె ఫ్రిడ్నెస్ స్పందించారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ ఆశయాలకు అనుగుణంగా విజేతలను ఎంచుకుంటామని చెప్పారు. "ఈ కమిటీ మీడియా, బహిరంగ ప్రచారాలను గమనిస్తోంది. నోబెల్ గ్రహీతల చిత్రాలు ఉన్న గదిలో కూర్చుని ఆ లేఖలను మేం చూస్తాం. ఆ గది మాకు ధైర్యాన్నిస్తుంది. సమగ్రతతో పనిచేసే సంకల్పాన్ని కలిగిస్తుంది. ఆల్ఫ్రెడ్ నోబెల్ ఆశయాలకు అనుగుణంగా మేం నిర్ణయాలు తీసుకుంటాం" అని వెల్లడించారు. త్వరితగతిన దక్కిన దౌత్య విజయాలకంటే.. స్థిరమైన, బహుపాక్షిక ప్రయత్నాలకు కమిటీ ప్రాధాన్యం ఇస్తుంటుంది. ట్రంప్ ప్రయత్నాలు సుస్థిర ఫలితాలు ఇస్తాయని ఇంకా నిరూపితం కాలేదని హెన్నీ జాక్సన్ సొసైటీలో చరిత్రకారుడుగా ఉన్న థియో జెనౌ అభిప్రాయం వ్యక్తంచేశారు. "ఒక ఘర్షణను స్వల్పకాలంపాటు ఆపడానికి.. దాని మూలకారణాలు గుర్తించి, పరిష్కరించడానికి మధ్య చాలా తేడా ఉంటుంది" అని వివరించారు. వాతావరణ మార్పులపై నమ్మకం లేనివారికి ఇలాంటి ప్రతిష్ఠాత్మక అవార్డులు దక్కుతాయని అనుకోవడం లేదన్నారు. అయితే, ఇప్పుడు ట్రంప్‌నకు నోబెల్ మిస్ అయినా.. 2026లో ఆయన మరోసారి పోటీ పడే అవకాశం ఉంది. శాంతి బహుమతి కోసం ఆయన యుద్ధం ఇప్పుడే మొదలైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# రూ.1,100 కోట్ల భూములను రక్షించాం

-మొదటి పేజీ తరువాయి

భద్రత సిబ్బందిని నియమించుకుని, వేట కుక్కల ను మోహరించి వారి ప్రయత్నాలను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు వ్యక్తిపై రెవెన్యూ, జలమండలి అధికారుల ఫిర్యాదుతో పోలీసులు 4 క్రిమినల్ కేసులు నమోదు చేశారు. కోర్టులోనూ వాదనలు జరుగుతు న్నాయి. ఈ క్రమంలోనే కబ్జాలో చిక్కుకున్న భూమిని రక్షించాలంటూ అధికారులు ఇటీవల హైడ్రాను ఆశ్రయించగా కమిషనర్ రంగనాథ్ విచారణ జరిపించారు. కబ్జాదారు వద్ద ఉన్న పత్రాలు నకిలీవని తేలడంతో సిబ్బంది, పొక్లెయిన్లలతో హైడ్రా రంగంలోకి దిగింది. కబ్జా భూమిలోని షెడ్లను నేలమట్టం చేసి చుట్టూ కంచె నిర్మించి, లోపల ప్రభుత్వ భూమి అని తెలిపేలా బోర్డులను ఏర్పాటు చేసింది. గాజులరా మారం మహాదేవపురంలో పార్కులు, ప్రజావస రాలకు ఉద్దేశించిన 3.5 ఎకరాల ఆక్రమణ లపై అధికారులు చర్యలు తీసుకున్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని మేడ్చల్ విలేజ్ ఏజీ ఆఫీసు ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ లేఅవుట్లలో ఆక్రమణకు గురైన మూడు ఎకరాల పార్కులు, రోడ్లు, ఖాళీ స్థలాల కబ్జాలనూ తొలగించింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తట్టి అన్నారంలో 680 గజాల పార్కు స్థలాన్ని ఆక్రమణ నుంచి విడిపించినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

# మరియా కోరీనాను వరించిన నోబెల్ శాంతి

-మొదటి పేజీ తరువాయి



ట్రంప్ అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ ఏడాది మొత్తం 338 మంది ఈ శాంతి పురస్కారానికి నామినేట్ అవ్వగా.. అకాడమీ సభ్యులు మరియా వైపు మొగ్గుచూపారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మచాడోకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో మచాడో ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. గత ఏడాది కాలంగా అజ్ఞాతంలో జీవించాల్సి వచ్చిందని పేర్కొంది. ఆమె వెనెజువెలా పార్లమెంట్ సభ్యురాలిగా, దేశ విపక్ష నేతగా పనిచేశారు. వెనెజువెలా సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె.. శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యం కోసం కృషిచేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని నోబెల్ కమిటీ వెల్లడించింది. నోబెల్ శాంతి బహుమతిని 1901 నుంచి 105 సార్లు ప్రకటించారు. ఇందులో 111 మంది వ్యక్తులు, 31 సంస్థలు ఇప్పటివరకు ఈ పురస్కారాన్ని అందుకున్నాయి. ఈ అవార్డు అందుకున్న అతిపిన్న వయస్కురాలిగా పాకిస్థాన్‌కు చెందిన హక్కుల కార్యకర్త మలాలా యూసఫ్‌జాయ్ నిలువగా.. జోసెఫ్ రాట్‌బ్లాట్ 86 ఏళ్ల వయసులో దీనిని అందుకున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి వెనెజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోను వరించింది. ఆ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం చేసిన పోరాటానికి గాను ఆమెను ఈ బహుమతికి ఎంపిక చేశారు. నోబెల్ శాంతి బహుమతికి మరియా కొరినా ఎంపిక కావడంతో.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ బహుమతిపై పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి. నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలని ట్రంప్ అధ్యక్ష పీఠంపై ఎక్కిన నాటి నుంచి తహతహలాడిపోతున్నారు. ఆ క్రమంలోనే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పీవోకేతోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం దాడులు చేపట్టింది. కొన్ని గంటల తర్వాత ఈ దాడులు ఆగిపోయాయి. దీంతో ఈ దాడులు తన ఆదేశాలకు అనుగుణంగానే ఆగిపోయాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ వేదికల మీద నుంచి పలు సందర్భాల్లో ప్రపంచానికి చాటే ప్రయత్నాన్ని చేశారు. కానీ ట్రంప్ చేసిన ఈ తరహా వ్యాఖ్యలను భారత్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా గాజా-హమాస్ యుద్ధవిరమణకు ఒత్తిడి తెచ్చారు. అయినా ఆశలు దక్కలేదు.

# అనుమతిస్తే 13 నుంచి తాత్కాలిక బదిలీలకు సిద్ధం

## ప్రభుత్వానికి పాఠశాల విద్యాశాఖ లేఖ



**హైదరాబాద్,నీలగిరి వార్త:** జీవో 317తో నష్టపో యిన ఉపాధ్యా యులను తాత్కాలిక డిప్యుటేషన్‌పై బదిలీలు చేసేందుకు అనుమతి ఇస్తే ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని పాఠశాల విద్యా శాఖ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంచాలకుడు నవీన్ నికోలస్ తాజాగా విద్యాశాఖ కార్యదర్శికి లేఖ రాశారు. రెండు నుంచి మూడేళ్ల పాటు తాత్కాలిక డిప్యుటేషన్లకు గత నెల 16న సాధారణ పరిపాలనా శాఖ మార్గదర్శకాలతో జీవో 190ని జారీ చేసింది. ఆ తర్వాత ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. బాధిత ఉపాధ్యాయులు మాత్రం ప్రజాప్రతినిధుల ద్వారా అధికారులపై జీవో 190ను అమలు చేయాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. తొలుత దరఖాస్తులు స్వీకరిస్తేనే డిప్యుటేషన్లకు అవకాశం ఏర్పడుతుంది. ఈ క్రమంలో విద్యాశాఖ దరఖాస్తులను స్వీకరించి బదిలీలు చేయాల్సి ఉన్నందున ప్రభుత్వ అనుమతి కోరుతూ సంచాలకుడు లేఖ రాశారు. అయితే టీచర్ల హేతుబద్ధీకరణ జీవో 25తో సంబంధం లేకుండా డిప్యుటేషన్లు చేయాలని, బాధితులు అందరికీ న్యాయం జరిగేలా చూడాలని ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులు, ప్రధాన కార్యదర్శి పోచయ్య తదితరులు విద్యాశాఖ అధికారులకు విన్నవించారు.

# కొట్లాడడమే జాగృతి లక్ష్యం

## ఇచ్చిన హామీల కోసం ప్రభుత్వంతో పోరాటం.. జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపు



**హైదరాబాద్,నీలగిరి వార్త:** జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లు ఉంటుందని.. అదే విధంగా పిడికిలెత్తి పోరాటం చేయాల్సి ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పోరాటాలు జాగృతి రక్తంలోనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ పోరాటంలో అగ్రభాగాన నిలబడ్డామని అన్నారు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో పలువురు తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి తమ సంస్థలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు రూ.2,500 నెలకు ఇస్తామని మోసం చేసిందని.. అందుకోసం కొట్లాడాలంటూ సంస్థలోని సభ్యులకు ఆమె పిలుపు నిచ్చారు. ప్రసవం కోసం ఆస్పత్రులకు వెళ్లిన మహిళలకు గతంలో కేసీఆర్ కిట్ వచ్చేదని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అది కూడా ఆగిపోయిందంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. అడబిడ్డలకు కిట్ల సాధన కోసం ప్రభుత్వంపై కొట్లాడాలని సూచించారు. పేదింటి బిడ్డ పెళ్లికి ఇస్తానన్న తులం బంగారం కోసం కొట్లాడుదామన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలంటూ గద్దెనెక్కి కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీ బిల్లు తెస్తామని.. తీసుకు రాలేనందుకు కు జాగృతి ఆధ్వర్యంలో కొట్లాడదామని పేర్కొన్నారు. జాగృతి అంటేనే పోరాటాల జెండా.. జాగృతి అంటేనే విప్లవాల జెండా అంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభివర్ణించారు. ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
శనివారం
11.10.2025

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ అద్భుతమైన కృషి చేస్తున్నారు:

## కాంగ్రెస్ నాయకులు విక్రాంత్ రెడ్డి ప్రశంసలు



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి (నాగిరెడ్డిపేట్)**

ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ మదన్‌మోహన్ నాయకత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న ప్రగతిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా నాగిరెడ్డిపేట్ మండల్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఈ మధ్యకాలంలో పోచారం డ్యామ్ గతంలో ఎప్పుడు రాని వరదల కారణంగా కూలిపోతుంది అనే పరిస్థితి ఏర్పడిందని కానీ ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేసి నాగిరెడ్డిపేట్ వరప్రసాదాయని పోచారం ప్రాజెక్టును కాపాడిన నాయకుడు శాసనసభ్యులు మదన్ మోహన్ అని తెలియజేశారు .విక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ, "ఎమ్మెల్యే మదన్‌మోహన్ కేవలం ఎన్నికల సమయంలోనే కాదు, నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని తక్షణమే పరిష్కరిస్తున్నారు. ఆయనొక నిరంతర పోరాట యోధుడు. నియోజకవర్గ అభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధి, విజన్ ఎంతో గొప్పది. యువతకు ఉపాధి కల్పించడంలో, రోడ్లు, నీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులను మెరుగుపరచడంలో ఆయన తీసుకుంటున్న చొరవ అద్భుతం" అని కొనియాడారు.అభివృద్ధి పనుల్లో ఆదర్శం:అంతేకాకుండా, అనేక సంవత్సరాలుగా పరిష్కారం కాని పలు సమస్యలను సైతం మదన్‌మోహన్ రావు తనదైన శైలిలో పరిష్కరించారని, స్థానికంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజా సేవలో ఆదర్శంగా నిలిచారని విక్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా, విద్య, వైద్య రంగాలపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలుమెరుగుపడుతున్నాయని అన్నారు."మదన్‌మోహన్ రావు లాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం. ఆయన నిస్వార్థ సేవ, నిబద్ధత అందరికీ ఆదర్శం. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆయనకు పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటాం" అని విక్రాంత్ రెడ్డి తెలిపారు . నాగిరెడ్డిపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ కూడా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు.

# ఉదయం నోటిఫికేషన్! సాయంత్రానికి బ్రేక్!

సాయంత్రం 4 లోగా పలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు- ఎన్నికల నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం నిలుపుదల-

అర్థాంతరంగాఆగిపోయిన ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియ? హైకోర్టు ఆదేశాలు పాటిస్తాం!ఎన్నికల సంఘం






**చెన్నూరి అన్వేషి (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

రాష్ట్రంలో స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్ పడింది. ఉదయం 10.30 గంటల కు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన తొలి విడత స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చింది. మొదటి విడత నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ అధికారులు జారీ చేశారు.

### అర్థాంతరంగాఆగిపోయిన ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియ?

వెంటనే మొదటి విడత జెడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. కాగా, సాయంత్రానికి ఎన్నికల ప్రక్రియకు బ్రేక్ పడింది. పంచాయతీ ఎన్నికల కోసం దాదాపు ఏడాదిగా గ్రామాలు ఎదురుచూస్తుంటే అనేక గందరగోళాల మధ్య ఎన్నికల సంఘం ఇటీవల షెడ్యూల్ ఇచ్చింది. ఈ ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వడాన్ని సవాల్ చేయడంపై హైకోర్టు రెండు రోజులు విచారించి తాజాగా స్టే ఇచ్చింది. దీంతో ఈ ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన తొలి విడత ఎన్నికల నోటిఫికేషన్ సాయంత్రానికి అర్థాంతరంగా నిలిచిపోయింది.

### హైకోర్టు ఆదేశాలు పాటిస్తాం!ఎన్నికల సంఘం

స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఆదేశాలను పాటిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్‌ఇసి) ప్రకటించింది. ఈ మేరకు ఎస్‌ఇసి గురువారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేసింది.

### సాయంత్రం 4 లోగా పలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు

రాష్ట్రంలో తొలి విడత ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల నిర్వహణకు గురువారం ఉదయం నోటిఫికేషన్ వెలువడటంతో పలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. జెడ్‌పిటిసి స్థానాలకు 16 నామినేషన్లు దాఖలు కాగా, ఎంపిటిసి స్థానాలకు 103 నామినేషన్లు దాఖలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,963 ఎంపిటిసి, 292 జెడ్‌పిటిసి స్థానాలకు ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వడాన్ని సవాల్ చేయడంపై హైకోర్టు సాయంత్రం స్టే ఇచ్చింది. ఆ లోగా పలువురు అభ్యర్థులు ఎంపిటిసి, జెడ్‌పిటిసి స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. కాగా, హైకోర్టు స్టేతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయిన నేపథ్యంలో నామినేషన్లు చెల్లుబాటు అవుతాయా?లేక రద్దవుతాయా? అని అభ్యర్థుల్లో అయోమయం నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒ నెం .9పై హైకోర్టు స్టే విధించడంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పైనా హైకోర్టు స్టే విధించింది.

### ఎన్నికల నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం నిలుపుదల

ఎన్నికల నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ప్రస్తుత నోటిఫికేషన్ నిలిపివేస్తున్నట్లు ప్రకటన విడుదల చేసింది. కాగా, రాష్ట్రంలో అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్‌ను రద్దు చేస్తున్నట్లు ఎన్నికల కమీషన్ ప్రకటించింది. గత నెల 29వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే! ఆరోజు నుంచి రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. తాజాగా ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలిపివేసి, ఎన్నికల కోడ్‌ను తొలగించింది.

# లింగంపేటలో అద్భుతం ఉత్తర శబరిమలగా అయ్యప్ప దేవాలయంనిర్మాణంలో

## రవిగౌడ్ ఆధ్యాత్మిక సేవా తత్పరులు.

**నీలగిరి వార్తఎల్లారెడ్డి (లింగంపేట్)**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట గ్రామం ఇప్పుడు ఆధ్యాత్మిక శోభతో వెలుగొందుతోంది. లింగంపేట్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సేవా తత్పరులు అయిన రవి గౌడ్ అపారమైన భక్తి, దీక్షతో చేపట్టిన 'ఉత్తర శబరిమలగా శ్రీ అయ్యప్ప దేవస్థానం' నిర్మాణం పూర్తికాకుండానే భక్తులను, ప్రజలను విశేషంగా ఆకర్షిస్తోంది. కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయాన్ని కళ్లకు కట్టినట్లుగా ఇక్కడ నిర్మిస్తుండడం ఒక అద్భుత ఘట్టంగా నిలుస్తోంది. ఇంకొక విశేషమేమిటంటే ఇక్కడ 18 మెట్లు ఒకే రాతిపై నిర్మించడం అద్భుతం. అంతేకాకుండా గుట్ట పైన సహజ సిద్ధంగా ఏర్పడిన గుట్టను సహజ నిర్మాణం ను ఎక్కడ నిర్మాణంలో ధ్వంసం చేయకుండా చేపట్టడం అద్భుతమైన ఆలోచన. రవి గౌడ్ గత దశాబ్ది కాలంగా సేవా తత్పరత, ఆధ్యాత్మిక చింతన, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, సమాజ సేవలో ముందుంటున్నారు. ఆయన నిత్యం పేదలకు, నిస్సహాయులకు తన వంతు సహాయం అందిస్తూ, గ్రామంలో ఒక సేవా తత్పరునిగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా, గ్రామంలో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను, పూజలను నిర్వహించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు.నిజమైన శబరిమల అనుభూతిని అందించే 'ఉత్తర శబరిమలగా పలువురు అయ్యప్ప భక్తులకు అనుభూతినిచ్చేలా నిర్మాణం కొనసాగుతుంది. ఈ నిర్మాణం వెనుక ఆయన అపారమైన భక్తి, నిబద్ధత దాగి ఉన్నాయి. నిర్మాణ ప్రత్యేకతలు:ది ఈ ఆలయ నిర్మాణంలో కేరళ శబరిమలలోని ప్రధాన అంశాలను, వాస్తుశైలిని ప్రతిబింబించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ: ఆలయ నిర్మాణ పనులు వేగవంతం కావడానికి ఇటీవల పవిత్రమైన ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లింగంపేటలో రవి గౌడ్ చేస్తున్న ఈ కృషిని స్థానిక ప్రజలు, అయ్యప్ప భక్తులు, నాయకులు, గ్రామ పెద్దలు అభినందిస్తున్నారు. ఈ నిర్మాణం ద్వారా లింగంపేట త్వరలోనే తెలంగాణలోని ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోనుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రవి గౌడ్ చిత్తశుద్ధి, నాయకత్వ పటిమకు 'ఉత్తర శబరిమలగా ఒక నిదర్శనంగా నిలవనుంది. అంతేగాకుండా ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు 45 రోజులు భిక్ష కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాడు. గత దశాబ్ది కాలంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాడు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ఎల్లమ్మ గుడి నిర్మాణం చేపట్టి పూర్తి చేశాడు ఇప్పటికే పలువురి ప్రశంసలు అందుకుంటున్న రవి గౌడ్ మానవసేవే మాధవసేవ అని ముందుకు సాగుతున్నాడు.



# జూబ్లీహిల్స్ తెలుగుదేశం పార్టీ ఓటర్లు ఎవరికి జైకొడతారు?

ఎన్నికల్లో పోటీ చేయదని టీడీపీ నిర్ణయించడంతో సరికొత్త చర్చ?- 2014 ఎన్నికల్లో ఈ స్థానాన్ని టీడీపీ అభ్యర్థిగా మాగంటి గెలుపు? - టీడీపీ బలహీనపడ్డ పరిస్తితుల్లో మాగంటి బీఆర్ఎస్ లో చేరిక? - 2018, 2023 ఎన్నికల్లో ఆయన బీఆర్ఎస్ నుండి పోటీ చేసి గెలుపు? -మాగంటి భార్య సునీత పోటీ లో ఉండటం సానుభూతి మద్దతిస్తారా?- ఏపీలో బీజేపీతో పొత్తుఉండటంతో ఆపార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తారా? -3 సార్లు ఆయన విజయానికి కమ్మ సామాజికవర్గం మద్దతు కీలకం? - టీడీపీ సానుభూతిపరుల ఓట్లెవరికి? అన్నది మెదళ్ళు తొలుస్తున్న చర్చ?



**చెన్నూరి అన్వేషి (నీలగిరివార్త ప్రత్యేకం)**

తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయకూడదని టీడీపీ నిర్ణయించడంతో సరికొత్త చర్చ మొదలైంది. ఈ నియోజకవర్గం లో టీడీపీ ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారనే విశయం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక జరుగుతోంది వచ్చేనెల 11న జరిగే ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని తెలంగాణ టీడీపీ తొలుత ఉత్సాహం ప్రదర్శించింది. అయితే కేడర్ సన్నద్ధంగా లేరన్న కారణంగా ఈ ఎన్నికకు దూరంగా ఉండాలని ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో తెలంగాణ టీడీపీ నేతలు సమావేశ మయ్యారు. రాష్ట్రవిభజన తర్వాత తెలంగాణలో పట్టుకోల్పోతూ వస్తున్న టీడీపీ మళ్లీ పుంజుకోవాలనే ఆలోచనపై పెద్దగా ఆసక్తిచూపడం లేదని తాజానిర్ణయం తో స్పష్టమైందని వ్యాఖ్యలు విన్పిస్తున్న నేపథ్యం.ఐతే ఇప్పటికీ రాష్ట్రంలో టీడీపీకి బలమైన కేడర్ ఉంది. ఆ పార్టీ సానుభూతిపరుల ఓట్లు కొన్ని నియోజకవర్గాల్లో గెలుపోటములను ప్రభావితం చేస్తాయన్న అంచనాలు ఉన్నాయి. అయితే టీడీపీ సొంతంగా పోటీ చేసి గెలిచే పరిస్థితి లేకపోవడం, ఆ పార్టీతో పొత్తు పెట్టుకోడానికి ఇతర పార్టీలు సాహసించలేని పరిస్థితులు ఉండటంతో ఒంటరి పోటీ సరైన నిర్ణయం కాదని టీడీపీ అధినేత చంద్రబాబు డిసైడ్ అయ్యారని అంటున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ సానుభూతి పరుల ఓట్లు ఎటువైపు మళ్లుతాయి అనే చర్చ ప్రధానంగా జరుగుతోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో టీడీపీకి బలమైన ఓటు బ్యాంకు ఉన్నట్లు గత ఎన్నికలునిరూపిస్తున్న నేపథ్యం.2014లో జరిగిన ఎన్నికల్లో ఈ స్థానాన్ని బీజేపీ మద్దతుతో టీడీపీ గెలుచుకుంది. ఆ తర్వాత పరిణామాలతో టీడీపీ రాష్ట్రవ్యాప్తంగా బలహీనపడగా, జూబ్లీహిల్స్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బీఆర్ఎస్ లో చేరిపోయారు. ఇక 2018, 2023 ఎన్నికల్లో ఆయన బీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలిచారు. అయితే మాగంటి గోపీనాథ్ మూడుసార్లు ఈ నియోజకవర్గం నుంచి గెలవడానికి టీడీపీ సానుభూతిపరుల ఓట్లు, కమ్మ సామాజికవర్గం మద్దతు కీలకంగా చెబుతున్నారు.టీడీపీకి వెన్నుదన్ను గా నిలిచే కమ్మ సామాజికవర్గం ఈ నియోజకవర్గంలో ప్రభావం చూపే సంఖ్యలో ఉండటంతో వీరి ఓట్లు ఇప్పుడు నిర్ణయాత్మకశక్తిగా మారే అవకాశం ఉందంటున్నారు. టీడీపీ పోటీ చేయకపోవడం, తమ అభిమాన నేత మాగంటి గోపీనాథ్ మరణంతో వారి ఓట్లు ఎటు మళ్లుతాయనేది ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. మాగంటి భార్య సునీత బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తుండటంతో సానుభూతితో ఆమెకు మద్దతుగా నిలుస్తారా? లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉన్న సానుకూలతతో అటువైపు మొగ్గుతారా? అన్న సందిగ్ధత నెలకొంది. ఏపీలో బీజేపీతో పొత్తు ఉండటం వల్ల చివరి నిమిషంలో బీజేపీ అభ్యర్థికి పార్టీ మద్దతు ప్రకటిస్తే అటు వైపు నిలిచే అవకాశం ఉందా? అన్న చర్చ జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటిలానే టీడీపీ పోటీకి దూరంగా ఉండిపోయింది. ఎన్నికల ప్రచారంలో ఎక్కడా కనిపించని ఆ పార్టీ జెండాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయోత్సవంలో రెపరెపలాడాయి. జూబ్లీహిల్స్ లో రేవంత్ రెడ్డి నివాసం నుంచి గాంధీభవన్ వరకు జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ జెండాలతోపాటు టీడీపీ పతాకం రెపరెపలాడింది. దీంతో ఈ ఎన్నికల్లో టీడీపీ ఓటర్లు ఎటువైపు అన్న ప్రశ్న రాజకీయ పరిశీలకుల మెదళ్ళని తొలిచేస్తోంది.

# నిజామాబాద్ రూరల్ శాసన సభ్యుడు భూపతి రెడ్డి మాతృమూర్తి లక్ష్మి నరసమ్మ స్మారక ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మంత్రులు విఫ్ ఆది శ్రీనివాస్



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నిజామాబాద్? జిల్లా బోర్గాంలో నిజామాబాద్ రూరల్ శాసన సభ్యుడు భూపతి రెడ్డి మాతృమూర్తి దివంగత లక్ష్మి నరసమ్మ స్మారక ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ధనసరి అనసూయ సీతక్క సలహాదారు వేం నరేందర్ రెడ్డి మహమ్మద్ అలీ షబ్బీర్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులతో కలసి వేములవాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం భూపతి రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## స్వయం భూ కార్యసిద్ధి గణపతి ఆలయంలోసామూహిక లక్ష్మి గణపతి హెూమం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ కార్యసిద్ధి గణపతి దేవస్థానంలో ఆశ్వీయుజ బహుళ చవితి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం భక్తులు, మహిళలు, పుర ప్రముఖుల చే సామూహికంగా లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులచే మహా గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, అనంతరం సామూహిక లక్ష్మి గణపతి హెూమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి వెంకట్రావు తెలియజేసారు. ఆశ్వీయుజ బహుళ చతుర్థి మహా విశేషమని ప్రధాన అర్చకులు తెలిపారు. ఉద్యోగ అవకాశాలు, దీర్ఘకాల కోరికలు, ఇబ్బందులు, గ్రహ బాధలు నుండి ఉపశమనం పొందడానికిలక్ష్మీ గణపతి హెూమం లో పాల్గొనడం ఉత్తమమని వేద పండితులు తెలియజేశారు. ..... గణపతి అధర్వణశీర్షం, ఉపనిషత్ పారాయణ సంకల్పం చేసుకొని, సమస్యలు ఉన్నాయి అనుకున్న వారు సాయంత్రం వరకు ఉపవాసం ఉండి పారాయణం చేసుకోవాలి అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో స్వయం భు శివాలయం చైర్మన్ గూనూరు సురేష్, ప్రధాన అర్చకులు కొడమంచలి షణ్ముఖ శాస్త్రి (శ్రీనివాస్), కొడమంచిలి చలపతిరావు, సంగీస విగ్నేష్, మహేష్, పట్టణ ప్రముఖ వేద పండితులు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పసుమర్తి సాంభశివరావు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## చోడవరం లో రెండు రోజులు జిఎస్టీ ఎలక్ట్రానిక్ గృహోపకరణాల మేళా

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం లక్ష్మమ్మ గుడి ఆవరణలో గల శ్రీ సీతారామ కళ్యాణ మండపం లో జి ఎస్టీ నిర్వహించ తలపెట్టిన ఎలెక్ట్రానిక్ మరియు గృహెూపకరణాలు, వస్తు ప్రదర్శన మరియు అమ్మకం మేళా లో మొదటి రోజు కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు కే. ఎస్. ఎన్.ఎస్.రాజు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ మేళాను ప్రారంభించి, సదరు మేళాకు హాజరైన ప్రజలు కొనుగోలు దారులు మరియు వ్యాపార వర్గాలకు సంబంధించిన సంఘం సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర మరియు రాష్ట్ర కూటమి ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీ టాక్స్ ఫలాల గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమము రాష్ట్రపన్నుల డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ ఎల్. పద్మావతి అనకాపల్లి, జి ఎస్ టీ అధికారి ఎన్. కిషోర్ కుమార్, ఆంజనేయులు ఎంపిడిఓ చోడవరం,సచివాలయ సిబ్బంది రాష్ట్ర మరియు జిల్లా స్థాయి అధికారుల ఆదేశాలు ప్రకారం ఎలెక్ట్రానిక్ వస్తువులు వ్యాపార వర్గ ప్రతినిధుల సహకారం తో నిర్వహించారు.




## ఎడిస్ లార్వా నివారణకు దృష్టి పెట్టాలి

### డి ఎం ఓ వరహాల దొర

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

ఎడిస్ లార్వా నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా మలేరియా అధికారి కే వరహాలు దొర సూచించారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోనీ గొప్పూరు, కొండవీధి గ్రామాల లో శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలో జరుగుతున్న ఎడిస్ లార్వా సర్వే నిర్వహణ పై గొప్పూరు లో జిల్లా మలేరియా అధికారి ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామం లో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు గురించి, దోమల నివారణకు మరింత జాగ్రత్తగా పని చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. గ్రామం లో కలెక్టరు పంపిన దోమతేరలు వాడుకునే విధానం గురించి అవగాహనకల్పించారు , గ్రామ పెద్దలతో సమావేశం అయ్యి వారికి డెంగ్యూ, మలేరియా చికెన్ గున్యా వ్యాధులు పట్ల, అవి ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఓ వరహాలు దొర, ఏ ఎం ఓ సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి ఎస్ వి రమణ, హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, నాని, ఎ ఎన్ ఎమ్ సుగుణ కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు:- జాజాల సురేందర్.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం శివనగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ కార్యకర్త మాజీ ఎమ్మెల్యే సురేందర్ వీరాభిమాని నాగరాజు నూతన గృహప్రవేశ మహెూత్సవ ఆహ్వానం మేరకు వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గారు మరియు వారితో పాటు మండల నాయకులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఒక కార్యకర్త పిలవగానే వారి ఇంటికి వచ్చి ఆ కుటుంబం యొక్క నూతన గృహ ప్రవేశ సంతోషాన్ని రెట్టింపు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



# బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్న బిజెపి భారీ మూల్యం చెల్లించక తప్పదు

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**అక్టోబర్ 10:**

బీసీ బిల్లును 9 వ షెడ్యూల్లో చేర్చకుండా గవర్నర్ దగ్గర రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో పెట్టి ఈసీలకు తీరని అన్యాయం చేసినటువంటి బిజెపి పార్టీ ముమ్మాటికి బీసీల ద్రోహి అని, రాబోయే ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించక తప్పదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం లిజిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ హెచ్చరించారు. రేపటి నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ప్రదర్శనలు ధర్నాలు ర్యాలీలు చేయబోతున్నామని బిసీలకు ద్రోహం చేసిన ఎవరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడారు. బీసీల నోటి కాడ కూడుని లాక్కున్న రాజకీయ పార్టీలని వదిలిపెట్టమని అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు మాట్లాడుతూ విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల ద్వారా బీసీ బిడ్డల బతుకులు మారుతాయని ఎదురుచూస్తున్న బీసీలకు సాంకేతి కారణాలు చూపించి అన్యాయం చేస్తున్న రాజకీయ పార్టీలు పద్ధతి




మార్చుకోవాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల్లో బీసీలు గుణపాఠం చెప్తారని అన్నారు. లిఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు కేతేపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు అమృతం మల్లికార్జున్, కార్యదర్శి మసనం శివ నాగేశ్వరరావు, కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మోడేపల్లి వెంకటాచారి ,యువజన విభాగం అధ్యక్షులు కూరపాటి సతీష్, మహిళా విభాగం నాయకురాలు చెన్న ఉమా తదితరులు పాల్గొన్నారు..

## అదిలాబాద్ నిర్మల్ జిల్లా పిసిసి అబ్జర్వర్ గా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**
**నీలగిరి వార్త:**

అదిలాబాద్, నిర్మల్ జిల్లాకు పిసిసి అబ్జర్వర్ గా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని నియమిస్తూ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు కామారెడ్డి చెందిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి అదిలాబాద్ నిర్మల్ టీపీసీసీ నూతన కమిటీలు ఏర్పాటు చేసే బాధ్యతలను అప్పగించారు. పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేయాలని ఆయనకు సూచించారు.



## బీఆర్ఎస్ కార్యకర్త మధుకర్ కుటుంబానికి అండగా రాష్ట్ర నాయకులు కౌశిక హరి

**నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 10 :**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం, బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ముదిమడుగుల మధుకర్ ఇటీవల ఆకస్మికంగా కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కౌశిక హరి స్వయంగా బ్రాహ్మణపల్లి గ్రామానికి వెళ్లి మధుకర్ కుటుంబాన్ని పరామర్శించారు. మధుకర్ తండ్రి ముదిమడుగుల రాజయ్య , కుటుంబ సభ్యులతో మాట్లాడిన కౌశిక హరి వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. మధుకర్ అకాల మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొంటూ, ఆయన పార్టీ పట్ల ఉన్న నిబద్ధత, ప్రజల సేవలో చూపిన తపన గుర్తు చేసుకున్నారు. కౌశిక హరి మాట్లాడుతూ, "మధుకర్ వంటి శ్రమజీవి కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీకి వెన్నెముక. ఆయన త్యాగాన్ని పార్టీ ఎప్పటికీ మర్చిపోదు. మధుకర్ కుటుంబానికి పార్టీ పూర్తి అండగా ఉంటుంది. ఏ పరిస్థితుల్లోనైనా వారికి సహాయం అందిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బి ఆర్ ఆర్ రిసార్ట్స్ ను ప్రారంబించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని దుండిగల్ బొంగునూరి కిషోర్ రెడ్డి, నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బి ఆర్ ఆర్ రిసార్ట్స్ ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భం గా మంత్రి శ్రీధర్ బాబు కు పుష్పగుచ్ఛం ను మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావు అందజేశారు. ఈకార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి . ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జిల్లా వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ గెలుపు కోసం చంద్రబాబు భారీ స్కెచ్ ?

### కాంగ్రెస్ పార్టీని ఓడించేలా అందరూ ఏకమయ్యారు.

### విజయశాంతి ఆరోపణల వెనుక అంతర్గత రహస్యమిదేనా?

### బీజేపీకి చంద్రబాబు సపోర్ట్ ఇచ్చినట్లే ఇచ్చి,సైలెంట్ గాకేసీఆర్ కుమద్దతు?

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తేదీ ఖరారు అయిన సంగతి తెలిసిందే! సరిగ్గా నెల రోజుల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక జరగనుంది. అక్టోబర్ 13వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుండగా నామినేషన్లు అక్టోబర్ 21వ తేదీ వరకు కొనసాగుతాయి. నవంబర్ 11వ తేదీన జూబ్లీహిల్స్ పైనిక పోలింగ్ ఉంటుంది. నవంబర్ 14వ తేదీన రిజల్ట్ ప్రకటిస్తారు. ఇలాంటి నేపథ్యంలో ఇప్పటికే కాంగ్రెస్ అలాగే బీజేపీ అటు గులాబీ పార్టీ మూడు కూడా రంగంలోకి దిగాయి. గులాబీ పార్టీ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ భార్య సునీతను ప్రకటించేశారు. అంతేకాదు కాంగ్రెస్ కు వ్యతిరేకంగా గ్రౌండ్ స్థాయిలో గులాబీ పార్టీ నేతలు ప్రచారంలో కూడా దిగారు. అయితే ఇలాంటి నేపథ్యంలో చంద్రబాబు నాయుడు, గులాబీ పార్టీకి సపోర్ట్ గా నిలుస్తున్నాడని విజయశాంతి సంచలన పోస్ట్ పెట్టారు. బీజేపీ పార్టీకి చంద్రబాబు సపోర్ట్ ఇస్తున్నట్లే ఇచ్చి, సైలెంట్ గా కేసీఆర్ కు మద్దతు తెలుపుతున్నారని ఆమె బాంబు పేల్చారు. అందుకే పోటీ నుంచి టీడీపీ తప్పుతుందని వెల్లడించారు. తమ టీడీపీ కార్యకర్తలు గ్రౌండ్ స్థాయిలో గులాబీ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నట్లు కూడా ఆమె ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీని ఓడించేలా వీళ్ళందరూ ఏకమయ్యారని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో విజయశాంతి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి.



## 32 మిస్సింగ్ ఫోన్లు రికవరీ చేసిన.

### వరంగల్ మట్టెవాడ పోలీసులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మట్టేవాడ పోలీసులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ పోర్టల్ ద్వారా 6 లక్షల 80 వేల రూపాయల విలువగల 32 మిస్సింగ్ ఫోన్లను విజయవంతంగా ట్రేస్ చేసి రికవరీ చేశారు. రికవరీ చేసిన ఫోన్లను ధ్రువీకరణ చేసి యజమానులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శుభం నగరాలే, మట్టేవాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్ పర్యవేక్షణలో కానిస్టేబుల్ మాచర్ల సుమన్ సి ఈ ఐ ఆర్ సిస్టంను సమర్థవంతంగా ఉపయోగించి మిస్సింగ్ దొంగలించబడిన ఫోన్లను గుర్తించి ట్రేస్ చేశారు. గతంలో కూడా వరంగల్ మట్టవాడ పోలీసులు 200 పైగా మిస్సింగ్ ఫోన్లను సాంకేతిక ఆధారిత కృషి ద్వారా ట్రేస్ చేసి వాటిని యజమానులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఫోను వినియోగదారులకు పోలీసులు కొన్ని సూచనలు చేశారు. మీ మొబైల్ ఐఎంఈఐ నెంబర్ను నమోదు చేసుకొని భద్రంగా ఉంచుకోండి, మొబైల్ పోయిన వెంటనే సి ఈ ఐ ఆర్ వెబ్సైట్లో లేదా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి అని యజమాన్యం ఐఎంఈఐ వివరాలు నిర్ధారించకుండా సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కొనుగోలు చేయొద్దని సూచనలు చేశారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కో- ఆర్డినేటర్లు కీలక పాత్ర వహించాలి: చామల రఘుపతి రెడ్డి

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు ఇస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కీలక పాత్ర వహించాలని టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర సెక్రటరీ .చామల. రఘుపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా ప్రధాన పాత్ర వహించిందని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్క సోషల్ మీడియా నాయకుడి పై ఉందని సోషల్ మీడియా ద్వారా పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని త్వరలో తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ .ఆదేశాల మేరకు నియోజకవర్గ సోషల్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వానికి ప్రజలకు మధ్యలో సోషల్ మీడియా విభాగం వారధి లాగా పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో వికారాబాద్ అసెంబ్లీ మీడియా ఇంచార్జ్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, సిద్దునూరు యాదగిరి, టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ విజయ్ కుమార్, కో కోర్డినేటర్ నరేందర్ రోహిత్ వివిధ వార్డుల సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ శిక్షణ తరగతులు పరిశీలించిన సహాయ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచింగిపుట్టు మండలం లో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో జరుగు "రెండవ విడిత "తరల్ "శిక్షణ కార్యక్రమానికి అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్.. స్వామి నాయుడు,(సమగ్ర శిక్ష,పాడేరు) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జిల్లా కలెక్టర్ అల్లూరి జిల్లాను అగ్ర పదములో నడిపించుటకు విద్యార్థులు యొక్క అభ్యసన సామర్థ్యం లు పెంచుటకు తరాల్ "శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థుల యొక్క లెర్నింగ్ లెవెల్స్ పెంపుదలకు శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు అదేవిధంగా విద్యార్థులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ స్టూడెంట్ కిట్ అందజేశామని చెప్పారు. గత 10వ తరగతి పరీక్షల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడం వల్ల ఈ తరాల్ శిక్షణ కార్యక్రమం పిల్లలకు ఉపయోగపడుతుందని వచ్చే విద్యా సంవత్సరం గ్రౌండ్ లెవెల్ లో విద్యార్థులకు నేర్పించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అన్నారు. అదేవిధంగా మన జిల్లాలో 39 హాస్టల్లో ప్రపోజల్ పెట్టగా 33 హాస్టల్లో శాంక్షన్ చేశారు. ఏ ఎస్ ఆర్ జిల్లాలో 373 స్కూల్స్ భవనము లేక ఉన్నాయి కలెక్టర్ చొరవ ఎక్కడ కూడా బిల్లింగ్ లేకుండా స్కూల్స్ ఉండకూడదని ఉద్దేశంతో 45 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది అని అన్నారు.. అదేవిధంగా పి వి టి జి హేబిటేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు 34 హాస్టల్లో మంజూరు అయింది దీనికి 170 కోట్లు ప్రాజెక్టు మంజూరు అయింది. కేజీబీవీ లో 18 బిల్డింగులు మంజూరు అయింది. 33 న్యూ ప్రైమరీ బిల్డింగ్స్ మంజూరు అయింది. పి ఎఫ్ ఎం ఎస్ గ్రాండ్స్ అన్ని స్కూల్స్ లో రిలీజ్ చేయిం చాం. అన్ని స్కూల్ కాంప్లెక్స్ ల కు లక్ష రూపాయలు గ్రాంటు మంజూరు చేయిం చాము. జిల్లా పరిషత్ ,గవర్న మెంట్ హై స్కూల్స్ లో చదువుతున్న బాలికలకు ప్రత్యేకమైన హాస్టల్ లు మం జూరు చేసాం. అరకు వేలి లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొదటిగా ప్రారంభించాం. జోలాపుట్ లో ఎన్నో సంవత్సరాల నుండి శిధిలావస్థలో ఉన్న బిల్డింగ్ స్థానం లో కొత్తగా హాస్టల్ బిల్డింగ్ ను 200మందికి విద్యార్థులు కు సరిపడ బిల్డింగ్ ను మంజూరు చేసాము. ప్రతీ మండలం లో




జూనియర్ కాలేజ్, మరియు డిగ్రీ కాలేజీ లో ఎన్సిసి యూనిట్ ఏర్పాటు కు కలెక్టర్ ప్రతి పాదనలు ప్రభుత్వం కు పంపించారు. ఎన్సిసి లో ఏ బి సి సర్టిఫికెట్ లు ఇస్తారు, ఎన్సిసి లో సి సర్టిఫికెట్ ఉంటే ఎయిర్ పోర్స్ లో, డిఫెన్స్, ఆర్మీ లో పరీక్షలు రాయకుండానే ఉద్యోగం వస్తుంది. గిరిజన విద్యార్థులు ప్లాన్ ఏరియా వారి కంటే చాలా దృఢంగా వుంటారు, కాబట్టి ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, డిఫెన్సె లో తొందరగా ఉద్యోగం వస్తుంది. ఏ ఎస్ ఆర్ జిల్లా కు ప్రత్యేక "ఎన్సిసి ట్రైబల్ బేటాలియన్ "ఏర్పాటు కు కలెక్టర్ ద్వారా ప్రతీ పాదనలు పంపించారు.అదేవిదంగా ప్రతీ మండలం కు "మండల్ రిసోర్స్ సెంటర్ "(ఎం ఆర్ సి ) కు 55 లక్షలు మంజూరు కు కలెక్టర్ ద్వారా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష, అమరావతి వారికి ప్రతిపా దనలు పంపించాము.గిరిజన విద్యార్థులు లకు ఇన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ము కాబట్టి దీన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫ లా లు అందివ్వా లని ఆశిస్తున్నాను అని అన్నారు . ఈ కార్యక్రమం లో ఎంఈఓ, స్టేట్ రిసోర్స్ పర్సన్ లు మహాలక్ష్మయ,తులసి..కాంప్లెక్స్ హెడ్ మాస్టర్స్, ఉపాధ్యాయులు, సిఆర్పి లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఛార్జిలను పెంచడం సరికాదు

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

పెంచిన ఆర్ టి సి ఛార్జిలను తగ్గించాలని కోరుతూ నేడు సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద నిరసన చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొంతమంది పెట్టుబడిదారులకు కోట్లాది రూపాయలు ఇస్తూ, కోట్లాది మంది ప్రజలకు ఉపయోగపడే ఆర్ టి సి ఛార్జిలను పెంచడం అంటే ప్రభుత్వాలు ఉన్నవాళ్లకు ప్రజల నుండి వసులు చేసి పెట్టుబడిదారులకు పంచడానికే ఉన్నాయని ఆరోపించారు.ఇది తెలుసుకోలేని ప్రజలు బూర్జవా పార్టీలకు ఓట్లు వెయ్యడం ద్వారా ఇలాంటి కష్టాలు వస్తాయని ప్రజలు వాటిని గ్రహించేంత వరకు కమ్యూనిస్టులుగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి పేద ప్రజల పై భారం పడకుండా నిర్ణయాలు తీసుకోవాలని,వెంటనే పెంచిన ఛార్జిలను తగ్గించి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్,సిపిఐ నాయకులు నర్సింహా రెడ్డి, వెంకటేష్,ఇమామ్, చంద్రయ్య,శ్రీనివాస్ చారీ,రాజు,సామెల్, యాదగిరి, నర్సింహ,చంద్రకాంత్,గురప్ప,ఆశప్ప,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# అనుమతులు లేకుండా మతాబలు విక్రయిస్తే చర్యలు

## - ఎస్సై రామకృష్ణ

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**



దీపావళి పండగ సందర్భం గా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అనుమతులు తీసుకుని క్రింది జాగ్రత్తలు పాటించాలని ముంచిగిపుట్ ఎస్సై జయ రామకృష్ణ సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాణ సంచా మందుగుండు సామగ్రి తయారు చేసే వారు ఫార్మ్ 20 ప్రకారం అన్ని అనుమతులు తీసుకోవాలనీ, మందుగుండు సామగ్రి అమ్మాలని అనుకునే వారు సంబంధిత శాఖల నుండి అనుమతి పత్రాలు తీసుకోవాలనీ, తయారీ కేంద్రాలు నిలువ ఉంచే ప్రదేశాలు నివాస ప్రాంతాలకు దూరం గా ఉండాలనీ. అన్ని ముందస్తు జాగ్రత్తలు, సేఫ్టీ మెజర్మెంట్స్ తీసుకోవాలనీ, చిన్న పిల్లలు వృద్ధులు ను తయారీ మరియు విక్రయ కేంద్రాలు వద్ద ఉంచరాదనీ. విక్రయ కేంద్రాలు వద్ద ఒకవేళ ప్రమాదం సంభవిస్తే దానిని నిలువరించేందుకు అన్ని జాగ్రత్తలు ముందు గా సిద్ధం చేసుకోవాలి ఉదాహరణ: ఇసుక, మంచినీరు అందుబాటులో ఉంచాలని,లైసెన్స్ ఉన్నవారు లైసెన్స్ లేని వారికి మందు గుండు సామగ్రి అమ్మినట్లు ఐతే అక్కడ ఏమైనా ప్రమాదం సంభవిస్తే పూర్తి బాధ్యత ఆ సామగ్రి అమ్మినవారు వహించాలనీ. ప్రజలు అందరూ కూడా మందుగుండు సామగ్రి వినియోగించే సమయం లో క్రింది జాగ్రత్తలు తీసుకోవాలనీ,పూరి గుడెసెలు సమీపం లో పేల్చరాదు,మద్యం సేవించి వినియోగించరాదు, చిన్న పిల్లలకు ప్రమాదకరమైన మందుగుండు అప్పగించరాదు,ఏమైనా ప్రమాదాలు జరిగితే వెంటనే 100, 102, 108 వంటి అత్యవసర సర్వీస్ లకు కాల్ చేయవచ్చన్నారు.

# నియమ నిబంధనలతో వాహనాలు నడపాలి

## ఎస్సై కె.పాపీ నాయుడు.

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

నియమ నిబంధనలతో వాహనాలు నడపాలని ఎస్సై కె. పాపి నాయుడు ఆటోలు, ద్విచక్ర వాహనదారులకు ఆయన సూచించారు. శుక్రవారం మండలంలోని అరకు సంత బయలు గ్రామంలో జీపులు, ఆటోలు, ద్విచక్ర వాహనా దారులకు సమావేశం ఏర్పాటు చేసి ఎస్ఐ మాట్లాడారు. ఆయా వాహనదారులు నిర్లక్ష్య డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాలకు సంబంధించి పత్రాలు లేకుండా, హెల్మెట్ ధరించకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే అటువంటి వాహనాలన సీజ్ చేయడం జరుగుతాదని ఎస్ఐ హెచ్చరించారు. నియమ నిబంధనలకు కట్టుబడి వాహనాలు నడపాలని ఆయన వాహనదారులకు సూచించారు. ఈ సమావేశంలో వాహనదారులు పాల్గొన్నారు.



# రెండవ రోజు కొనసాగిన టరల్ శిక్షణా తరగతులు

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

టరల్ రెండవ రోజు శిక్షణా తరగతులలో భాగంగా ముంచంగిపుట్టు మండలంలోనీ గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఉన్నత పాఠశాల 2లో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా గణితంలో సులభ పద్ధతిలో బోధించడానికి మరియు అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుటకు కృత్యాధార బోధన ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులకు ఆటపాటలతోనూ ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధించడం వలన విద్యార్థులు ఆసక్తిగా పాల్గొంటారని ఎస్ఆర్పి ఉప్పే మహా లక్ష్మయ్య తెలిపారు. తెలుగులో అభినయ గేయాలు ద్వారా,ఆటపాటలు ద్వారా,కథలు చెప్పడం ద్వారా ,కృత్యాలు చేయడం ద్వారా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించవచ్చని ఎస్ఆర్పి తులసి లక్ష్మి తెలిపారు. మూడు రోజుల శిక్షణకు వచ్చిన ఎస్ఆర్పి లు ఉప్పే మహా లక్ష్మయ్య తులసీ లక్ష్మి శిక్షణార్థుల చే అనేక కృత్యాలను ఆటపాటలను అభినయ గేయాలను ఆడిస్తూ బోధనలో మెలకువలను తెలియజేస్తూ శిక్షణార్థులను ఎంతగానో ఆకట్టుకున్నారని ఎంఈఓ 1 కృష్ణమూర్తి , ఎంఈఓ 2 త్రినాథ్ తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలన్నిటిని పాఠశాలలో తూచా తప్పకుండా అమలు చేయాలని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కోరారు.



# చికోటి ప్రవీణ్‌ను కలిసిన షాపూర్ నగర్ శివ

## తిరుమల లడ్డు అందజేసి దసరా, దీపావళి శుభాకాంక్షలు

## స్నేహం లో రాజీ ఉండకూడదని సందేశం ఇచ్చిన చికోటి ప్రవీణ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

దసరా, దీపావళి పర్వదినాల సందర్భంగా షాపూర్ నగర్ శివ మిత్రులు ప్రముఖ సామాజిక కార్యకర్త చికోటి ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తిరుమల లడ్డు అందజేస్తూ పండగ శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ సందర్భంగా చికోటి ప్రవీణ్ మాట్లాడుతూ "స్నేహం అనేది జీవితంలో అత్యంత విలువైన బంధం. ఆ బంధంలో ఎప్పుడూ రాజీ పడకూడదు. నిజమైన స్నేహం అంటే పరస్పర గౌరవం, నమ్మకం, విశ్వాసం మీద నిలదొక్కుకోవాలి" అని పేర్కొన్నారు.ఆయన స్నేహితులు మాట్లాడుతూ "ప్రవీణ్ ఎల్లప్పుడూ సమాజంలో సానుకూల ఆలోచనలకు ప్రేరణగా నిలుస్తారు. ప్రతి పండుగను స్నేహం, ఐక్యత, ఆనందంతో జరుపుకోవాలన్న ఆయన సందేశం అందరికీ ఆదర్శం" అని అన్నారు.

ఈ సందర్భంగా షాపూర్ శివ మిత్రులు చికోటి ప్రవీణ్‌తో కలిసి దసరా ,దీపావళి పర్వదినాల శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంటీ కరప్షన్ కోర్డినేటర్ అనుగుల శివ కుమార్ బాలాజీ (సురారాం శ్రీ బాలాజీ మోటార్స్),విక్కీ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ ను కలిసిన శిక్షణ డిప్యూటీ కలెక్టర్

## నూతనం గా డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక అయిన శృతి హర్షిత.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 ద్వారా డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన శృతి హర్షిత శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.సత్య శారదను కలెక్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. శృతి హర్షిత వరంగల్ జిల్లా లో డిప్యూటీ కలెక్టర్ గా శిక్షణ పొందనున్నారు.



# రోడ్డు నిర్మాణం కోసంపీజీఆర్ఎస్ లో ఫిర్యాదు

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**



పాడేరు ఐటిడిఎలో జరిగిన ప్రజా సమస్య పరిష్కారం వేదికలో బుంగపుట్టు పీఆర్ రోడ్డు నుండి చుట్టుగొంది వరకు మంజూరు అయిన పీఎం జన్ మన్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం చేయాలని,లక్ష్మీపురం పంచాయితీ లక్ష్మీపురం పాత వీధిలో రోడ్డు బిడ్జి మంజూరు చేయాలని, అర్లాయిపుట్ జంక్షన్ నుండి బొక్కాయిగూడ వరకు బీటీ రోడ్డు మంజూరు అయిన,లక్ష్మీపురం,బుంగపుట్టు సచివాలయం భవన నిర్మాణం పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తూ జెయింట్ కలెక్టర్ వి.అభిషేక్ గౌడ్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగిందనీ జేసి గారు స్పందించి ఈ సమస్య పరిష్కారం కోసం సమాధిత అధికారులకు ఆదేశించడం జరిగింది,ఈ సందర్భంగా లక్ష్మీపురం సర్పంచ్ కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కారం చేయాలని గతంలో అనేక సార్లు స్పందనలో జిల్లా కలెక్టర్, పీఓ గార్లకు వినతులు ఇచ్చిన పరిష్కారం దక్కలేదు,అందుకు ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా ప్రభుత్వం,ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది, లేదంటే ప్రజలతో ఐటిడిఎ ముట్టడి చేస్తామని హెచ్చరించడం జరుగుతుంది,ఇందులో వార్డు,పిసా సభ్యులు పి.చందర్ రావు,కె.గోపాల్,కె.రామ్మూర్తి,సురేష్,చైతాన్, పి.జట్టు,కె.అద్దు, కె.భాస్కర్,వి.భాస్కర్,మహేష్ తోపాటు అధిక సంఖ్యలో గ్రామస్థుల పాల్గొన్నారు,

# విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిన ప్రభుత్వం

నీలగిరి వార్త హుజుర్ నగర్ రూరల్..

విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిదని, సమస్యలను పరిష్కారం చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సరైది కాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు . శుక్రవారం హుజూర్నగర్ పట్టణ కేంద్రం లో జరిగిన ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా విద్యా రంగం లో పురోగతి లేదన్నారు. పేద విద్యార్థులకు చదువును దూరం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు. గత ఆరు సంవత్సరాలనుండి విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలు 8600 కోట్లు పెండింగ్ లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం మరియు ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలర్షిప్స్ రాకపోవడం విద్యార్థులు కళాశాలలకు ఫీజులు చెల్లించాలని యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారని,వేల రూపాయలు కళాశాలకు ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని యాజమాన్యాలు చెప్పడంతో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని వారు పేర్కొన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 200 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉండటంతో మేము పాఠశాలల ను నడపలేమని యాజమాన్యం లు చేతులు ఎత్తేయడం విద్యార్థులు పాఠశాలకు దూరమయ్యారని, విద్యార్థుల చదువులు ఆగమవుతున్న ప్రభుత్వం మాత్రం దున్నపోతు మీద వర్షం కురసినట్లు వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలు మరియు గురుకులాలు పక్కా భవనాలు లేక అద్దె భవనాలలో విద్యార్థులు కాలం వెళ్ళదీస్తున్నారని, మెస్ కాస్మోటిక్ ఛార్జిలు పెండింగ్ లో ఉండడంతో అర్ధకాలితో పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు, ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌళిక వసతులు లేవని తరగతి గదులు, టాయిలెట్స్, మంచినీరు, కరెంట్ సౌకర్యాలు లేకుండా పురాతన




శిథిలావస్థలో వున్న పాఠశాల లో పేద విద్యార్థులు విద్యనుభ్యసిస్తున్నారన్నారు. ఒకవైపు ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యారంగం సంక్షోభంలో ఉంటే పట్టించుకోని ప్రభుత్వం యదేచ్ఛగా కార్పొరేట్ ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తూ కోట్ల రూపాయల దోపిడీకి తెరదీస్తున్నారన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని లేని పక్షం లో విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం హుజుర్నగర్ పట్టణ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన పట్టణ కమిటీ ఎన్నిక హుజుర్నగర్ పట్టణ నూతన కమిటీ ని శుక్రవారం 20 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గా చెవగాని ప్రదీప్ గౌడ్,నందిపాటి లోహిత్, ఆఫీస్ బేరర్స్ గా పవన్, సాకేత్, నవనీత్, జగన్ సింగ్, షరీఫ్, రాకేష్ తో పాటు మిగతా వారిని కమిటీ సభ్యులు గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు పల్లె వెంకట్ రెడ్డి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు పులుసు శ్రవణ్, నాయకులు వీరబాబు, నవీన్ తథితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న బంద్ ను విజయవంతం చేయండి బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి

- పచ్చిపాల రామకృష్ణ యాదవ్...

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 10



మునగాల: జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈనెల 14న విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు ప్రభుత్వ రంగ సంస్థల బందుకు పిలిపిస్తున్నట్లు బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బీసీ సేన జాతీయ కార్యదర్శి నరాల రుక్మారావు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ శుక్రవారం నాడు మునగాలలో పత్రిక ప్రకటన లో తెలిపారు పిలుపునిచ్చారు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని బీసీలకు రిజర్వేషన్లు న్యాయబద్ధమైనవని ఈ బందులో బీసీలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు

## రోడ్డు ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ వి సరిత కు వినతిపత్రం అందజేసిన 4వ వార్డు కాలనీవాసులు

మునగాల, ప్రతినిధి నీలగిరి వార్త: అక్టోబర్ 10

మునగాల:తమవీధిరోడ్డు ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని తమ కాలనీ రోడ్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించి సిసి రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ మునగాల గ్రామపంచాయతీ పరిధిలోని 4వ వార్డుకు చెందిన కాలనీవాసులు శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ సరిత కు మరియు మునగాల గ్రామపంచాయతీ కార్యదర్శి టిచంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు,అనంతరం వారు మాట్లాడుతూ, పూర్వకాలం నుండి ప్రధాన రహదారి వెంట పద్మావతి మహిళా పార్కు నందు చెరువు కట్ట నుండి నాగులమ్మ గుడికి వెళ్లే బజారు వరకు వరద నీరు వెళ్లేందుకు అలుగు కాలువ ఉండేదని కాలక్రమేనా నివాసాలు పెరగడంతో అలుగు కాలువపై బజారు ఏర్పడిందని , ఇట్టి అలుగు కాలువను కొంతమంది ఆక్రమించుకొని స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకోవడంతో, తమ వీధి ప్రజలు నిత్యం రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, రైతులు ట్రాక్టర్ పై ధాన్యం మరియు పశువులకు గడ్డి మేత తెచ్చుకునేందుకు కూడా ఇబ్బంది పడవలసి వస్తుందని, కావున తక్షణమే అధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన చెరువు కాలువ హద్దులను వెలికి తీసి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని తమ యొక్క వీధి ప్రజలకు శాశ్వతంగా రోడ్డు సమస్యను పరిష్కరించి అట్టి రోడ్డుపై సిసి రోడ్డు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తంగెళ్ల యాదగిరి, తంగేళ్ల సాంబశివరావు,బత్తిని సూరి,తంగెళ్లనవీన్,తంగెళ్లఅజయ్,గుంటిపెల్లి పవన్, వెంకన్న, నాగేశ్వరరావు, జి శివ,తదితరులు పాల్గొన్నారు.






## వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు అందని జీతాలు

పదో తారీకు వచ్చినా అందని జీతాలు భోజన విరామ సమయంలో నిరసన తెలిపిన ప్రభుత్వ వైద్యశాల ఉద్యోగులు

దేవరకొండ నీలగిరి వార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటిన జీతాలు అందిస్తానని ప్రకటించినప్పటికీ రాష్ట్రంలోని కొందరికి ఒకటో తారీఖున జీతాలు అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న వారికి జీతాలు అందించడం లేదని నిరసిస్తూ శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ప్రభుత్వ వైద్య ఉద్యోగులు ప్లే కార్డ్స్ చేతబుని మౌన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు జీతాలు ఆలస్యంగా అందిస్తే వడ్డీలు పెరిగిపోతాయని ప్రతి నెల ఈఎంఐ లకు వడ్డీ పడుతుందని వారు అన్నారు . తక్షణమే ప్రభుత్వం స్పందించి వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఒకటో తారీఖున వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## వాహన అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించవద్దు

వెంకటయ్య సిఐ సూర్యాపేట టౌన్.

నీలగిరి వార్త, సూర్యాపేట:-

కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం వేయించడం మోటారు ట్రాన్స్ పోర్ట్ చట్టరీత్యా విరుద్ధం అని సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య అన్నారు. జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించి గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిలిం తొలగిస్తున్నట్లు తెలిపారు. బ్లాక్ ఫిలిం వెనుక నేర సంఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయని, వీటిని నిర్మూలించడంలో భాగంగా శుక్రవారం నాడు సూర్యాపేట పట్టణ పోలీసులు మరియు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిల్మ్ ని తీసివేశారు. వాహనదారులు ఎవరు కూడా బ్లాక్ ఫిలిం ఉపయోగించవద్దని సిఐ కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.




## దొంతగని సైదులు మరణ వార్త తీవ్రంగా కలచివేసింది...

దొంతగాని సైదులు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి... మాజీ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్యయాదవ్.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 10

మునగాల మండల పరిధిలోని నేలమర్రి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దొంతగాని సైదులు అనారోగ్య కారణాలతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే,బి.ఆర్.ఎస్.కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్, వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాబొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, దొంతగాని సైదులు మరణవార్త తీవ్రంగా కలచివేసిందని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించి సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో బి.ఆర్.ఎస్.పార్టీ కోదాడనియోజకవర్గం సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్ బి.ఆర్.ఎస్.పార్టీ మునగాల మండల అధ్యక్షుడు తొగరు రమేష్. ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి . మాజీ జెడ్పిటిసికోల ఉపేందర్.తదితరులు పాల్గొన్నారు.



## వర్షానికి కూలిన పాత ఇల్లు

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పట్టణంలోని నెహ్రూగంజి లో గల గార్లపాటి సూర్యం పాత ఇల్లు గురువారం రాత్రి కురిసిన వర్షానికి శుక్రవారం ఉదయం కూలింది .ఈ ఇంటిలో నివసించే వారు అనేక సంవత్సరాలుగా హైదరాబాదులో నివసిస్తున్నారు. రోడ్డు మార్గం గుండా ఉన్న ఈ పాత ఇల్లు కూలడంతో ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. ఇలాంటి పాత ఇల్లు వర్షానికి దెబ్బతిని కూలే స్థితిలో ఉన్నాయని పట్టణ ప్రజలు అంటున్నారు .ఇకనైనా పాత కూలడానికి సిద్ధంగా ఉన్న పాత ఇండ్లను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు అంటున్నారు.

## సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న పౌరుడికి 30 రోజుల్లో సమాచారం అందజేయాలి:

- ఎంపీడీవో శేషగిరి శర్మ

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 10




మండల ప్రజా పరిషత్తు కార్యాలయం మిర్యాలగూడ లొ సమాచార హక్కు చట్టం 2005 వేడుకలు వారోత్సవాలు నిర్వహించడం జరిగినది. సమాచార హక్కు చట్టం 2005 మనదేశంలో 12.10.2025 నుండి అమలులోకి వచ్చింది. ఈనెల అక్టోబర్ 12వ తేది నాటికి 20 సంవత్సరాలు పూర్తి అయితుందని, పౌరులలో సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించాలని పారదర్శకత పౌరుల భాగస్వామ్యం, సుపరిపాలనను ప్రోత్సహించడానికి ఈ చట్టం ఉపయోగిస్తుందని ప్రజా ప్రయోజనంగా దీనిని పరిగణించాలని, పారదర్శకత, ప్రజాస్వామ్యం యొక్క పనితీరు ఇది తెలియజేస్తుందని, సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న పౌరుడికి 30 రోజులలో సమాచారం అందజేయాలని తెలియజేశారు పౌరులు తెలుగు భాషలో ఒక పేపర్ పైన పది రూపాయల స్టాంపు అతిచించి వారు కోరిన సమాచారాన్ని రాసి సంబంధిత అధికారికి పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారికి పంపించవలెను దానికి సంబంధిత అధికారి 30 రోజులలో సమాధానం సమర్పించవలసి ఉంటుంది అని తెలిపినారు. పౌర సమాచార అధికారి ఇచ్చిన సమాచారం సంతృప్తికరంగా లేకుంటే తప్పుదారి పట్టించేదిగా ఉంటే అసత్యమని భావిస్తే చెల్లించమని కోరిన రుసుము సహేతికము అనిపిస్తే మొదటి అప్పీలు అధికారికి దాఖలు చేయాలని ఎంపీడీవో శేషగిరి శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఏపీఎం, తదితరులు పాల్గొన్నారు



## బాల్యవివాహాల వల్ల అనేక నష్టాలు : దామరచర్ల ప్రాజెక్టు సిడిపివో చంద్రకళ

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 10

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలంలో గల మోడల్ స్కూల్ నందు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ ముఖ్యఅతిథిగా హాజరైనారు కార్యక్రమాన్ని ఉద్దేశించి బాల బాలికలకు పోషకాహారము మిల్లెట్స్ చిరుధాన్యాలు, పప్పులు, పాలు, పండ్లు , మునగాకు, గోంగూర ,బచ్చలకూర, తోటకూర, క్యారెట్లు బీట్రూట్లు, పల్లీలు, బెల్లం, నువ్వులు, ఖర్జూర, గుడ్లు, మాంసాహారం ,చేపలు తీసుకోవాలని పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత విద్య వల్ల కలిగే లాభాలు బాల్య వివాహాలు వల్ల కలిగే నష్టాలు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు చక్కెర నూనెలు ఉప్పు ఎక్కువ తీసుకోకూడదని పిల్లలకు తెలియజేసినారు .ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ , మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుజాత ,హెల్త్ సి హెచ్ ఓ ప్రవీణ్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ రజని, హెల్త్ సూపర్వైజర్ శాంతా ఏఎన్ఎం శైలజ, అంగన్వాడి టీచర్లు శశికళ, జయమ్మ, ఆశ వర్కర్ బాలురు, బాలికలు పాల్గొన్నారు.




## నీలగిరివార్త శేరిలింగంపల్లి రిపోర్టర్ వంద్ర ప్రగడ లక్ష్మణరావు మృతి

తీవ్రసంతాపంతెల్పిన నీలగిరివార్త పత్రిక ఎడిటర్ విష్ణుమూర్తి

ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

నీలగిరివార్త శేరిలింగంపల్లి రిపోర్టర్ వంద్ర ప్రగడ లక్ష్మణరావు అకాల మరణంపట్ల నీల గిరివార్త ఎడిటర్ విష్ణుమూర్తి అసోసియేట్ ఎడిటర్ చెన్నూరి అన్వేషి తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేశారు.అతి పిన్న వయసునుండి పాత్రికేయ వృత్తిలో పలు పత్రికలలో పనిచేస్తూ సీనియర్ పాత్రికేయుడయిన ఆయన మరణం పత్రికారంగానికితీరనిలోటని వారు సంతాప సందేశంలో పేర్కొన్నారు. వంద్ర లక్ష్మణరావు మరణంపట్ల వారి కుటుంబసభ్యులకు ప్రఘాడ సానుభూతిని తెలియజేస్తూ ఆయన కుటుంబసభ్యులకు ఆత్మ స్తైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు



# నిరసన చేయకుండా బీసీ నాయకులు అక్రమ అరెస్ట్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టి రెండు సంవత్సరాలు అయినా కూడా పట్టించుకోకపోవడం వల్ల బీసీ సంఘాలు అనేక ఉద్యమాలు చేసి ఒత్తిడి తీసుకురావడం జరిగిందని బిసి సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షులు చల్లమల్ల నర్సింహ అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తున్నామని బీసీలను నమ్మబలికించి తుతు మంత్రంగా శాసనసభలో బిల్లు పెట్టి ఈ బిల్లుకు అన్ని పార్టీలు ఆమోదం తెలపడం జరిగింది. కానీ చట్టబద్ధంగా రాజ్యాంగ సవరణ ద్వారా 9 షెడ్యూల్లో పెట్టే విధంగా ప్రయత్నం చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేసిందని బిసి సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. పార్లమెంటు సమావేశాల్లో తమ ఎంపీలను బీసీ రిజర్వేషన్ల బిల్లుపై మాట్లాడమనీ చెప్పకుండా అఖిలపక్ష కమిటీని ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్లకుండా జంతర్ మంతర్ లో ధర్నాలు చేసి బీసీల చెవిలో పూలు పెట్టి నటన చేసి, కేంద్రం కోర్టులో బంతిని వేసి చేతులు దులుపుకొన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టులో వేసిన రెడ్డి జాగృతి నాయకులపై నిరసనలు ధర్నాలు చేయమని పిలుపునివ్వడంతో అందులో భాగంగా స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ప్రజాస్వామ్య పద్ధతిలోనిరసన తెలియచేయడానికి సన్నద్ధం అవుతున్న సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని వారు తెలిపారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం ఇట్టి అక్రమ అరెస్టులను బీసీ సమాజం, ప్రజాస్వామ్యులంతా ముక్తకంఠంతో ఖండించాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహా అరెస్టు అనంతరం మాట్లాడుతూ చెప్పారు. కులగణన చట్టబద్ధంగా చేయకుండా డెలిగేషన్ కమిషన్ రిపోర్ట్ డాటా ను డెమోలో పెట్టకుండ హైకోర్టులో స్టే వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవరించిందని అన్నారు. బీసీలపై చిత్త శుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే వెంటనే అఖిలపక్షాన్ని ప్రధానమంత్రి , రాష్ట్రపతి వద్దకు తీసుకెళ్లి మెప్పించి పార్లమెంటులో తమ ఇండియా కూటమినీ కూడా మద్దతు చెప్పించుకుని పార్లమెంటులో రాజ్యాంగాన్ని సవరించి 9 షెడ్యూల్లో పెట్టించి చట్టబద్ధత కల్పించిన తర్వాత నే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు భూపతి నారాయణ గౌడ్, దాసరి వెంకన్న యాదవ్, కోడి లింగయ్య యాదవ్, జక్కుల రామచందర్ యాదవ్, గంగాధర జానకి రాములు తదితరులు వున్నారు.



## మానవత్వం చాటిన.. హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్...



హుజూర్ నగర్ మండలం, స్థానిక శ్రీనివాసపురం గ్రామం వద్ద రోడ్డు అస్తవ్యస్తంగా ఉండి అసంపూర్తిగా బ్రిడ్జి నిర్మాణం ఉండడంతో లారీ లోడు అదుపుతప్పి బ్రిడ్జి పై నుండి పడిన వరి ధాన్యం బస్తాల లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు తగిలినాయి హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అటు వైపుగా వెళుతుండగా మార్గమధ్యంలో జరిగిన సంఘటన చూసిన వెంటనే స్పందించి కారు దిగి, ఆఘమేఘాల మీద ప్రమాదంలో గాయపడిన వారి దగ్గరకు వెళ్లి బాధితులకు తక్షణ సాయం అందించారు. 108 అందుబాటులో లేకపోవడంతో క్షతగాత్రులను తన సొంత వెహికల్ లో హుజూర్ నగర్ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి స్పందించిన తీరుపై స్థానికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## సెయింట్ ఆన్స్ స్కూల్ నందు

### (ఆర్.టి.ఐ.) సమాచారహక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్న సీ.ఐ. డీ రామకృష్ణారెడ్డి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 10

మునగాల: తాడ్వాయి గ్రామం పరిధిలోని సెయింట్ ఆన్స్ స్కూల్ నందు ఆర్.టి.ఐ చట్టం పై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఇట్టికార్యక్రమంలో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి రామకృష్ణారెడ్డి, మరియు స్కూల్ ప్రిన్సిపల్ 150 మంది వరకు స్టూడెంట్స్ పాల్గొనడం జరిగింది, ఆర్టిఐ యాక్ట్ వల్ల మనకు ఎలాంటి హక్కులు పొందవచ్చు మరియు గవర్నమెంట్ ఆఫీసర్స్ మరియు ప్రైవేటు సంస్థలు గవర్నమెంట్ సంస్థలు మనకు సంబంధించినటువంటి సమాచారాన్ని ఎలాపొందాలి అనే విషయాల పైన సి.ఐ. రామకృష్ణారెడ్డి,స్టూడెంట్స్ కి వివరించడంజరిగింది.ఈకార్యక్రమంలో మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్, పోలీస్ సిబ్బంది విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.





## పేదింటి విద్యార్థినికి ఈ ఎల్ వి ఫౌండేషన్ చేయూత

గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 10:

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాల్లో జన్మించిన భీమనపల్లి కావ్య చదువులో మెరుగైన ప్రతిభ కనబరుస్తూ డాక్టర్ కావాలని తన లక్ష్యంతో ఇటీవల నిర్వహించిన నీట్ లో 393 ర్యాంక్ సాధించింది.ఈ నెల 13 లోపు కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ లో చేరాల్సి ఉండగా కావ్య లక్ష్యానికి ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారడంతో విషయం తెలుసుకున్న ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్.డాక్టర్ ఇరుగుదిండ్ల భాస్కర్ విద్యార్థిని ఉన్నత చదువుల కోసం ఈఎల్వి ఫౌండేషన్ అండగా ఉంటుందని శుక్రవారం ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగు దిండ్ల అశోక్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి విద్యార్థిని కి ఒక లక్ష రూపాయలను అందజేసి విద్యార్థిని అభినందించారు.ఈఎల్ వి ఫౌండేషన్ ప్రతి ఒక్క పేద వర్గాలకు అండగా ఉంటుందని తెలిపారు. వీరి వెంట గ్రామ పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు. పెద్దపల్లి జిల్లాఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కీర్తి శరణ్య అనే స్టూడెంట్ ఎంబీబీఎస్ చదువు కోసం పలువురు ముందుకొచ్చి ఆర్థిక సాయం అందిస్తున్నారు. నీట్ లో 979 ర్యాంకు సాధించి ఎంబీబీఎస్ చదవాలన్న శరణ్య లక్ష్యానికి ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారడంపై ఇటీవల వెలుగు పేపర్లో 'పని చేసుకుంటేనే బతికేది.. ఎంబీబీఎస్ ఎలా చదివేది? ' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన 'నా నేస్తం' చారిటబుల్ ట్రస్ట్ వారు ఆదివారం శరణ్యకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ మాజీ అధ్యక్షుడు కట్ల సత్యనారాయణ, తానిపర్తి సుధాకర్ రావు, కట్ల సంపత్, రంగు రాములు గౌడ్, వీరస్వామి గౌడ్, ప్రకాశ్,



## భారీ వాహనాలు రాకతో కాండ్రంగివలస సమీపంలో కృంగిన వంతెన

ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలో బాబుశాల పంచాయతీ కాండ్రంగివలస సమీపంలో ఉన్న వంతెన శుక్రవారం కృంగిపోయింది. దీంతో అటుగా వెళ్లే వాహనాలు దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ పరిధిలో పలు గ్రామాలలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండడంతో భారీ ట్రక్కులో గ్రావెల్ లోడుతో వంతెన పైనుండి వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా వంతెన కృంగిపోయింది. దీంతో నాలుగు చక్రాల వాహనాలు తిరిగేందుకు వీలు లేకుండా పోయింది. వంతెన నిర్మాణం చేపట్టి కనీసం రెండు సంవత్సరాల గడవకముందు వంతెన కృంగిపోవడంతో సంబంధిత గుత్తేదారులపై స్థానికులు మండిపడుతున్నారు. నాణ్యత లోపంగానే ఇలా జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వంతెన కృంగిపోవడంతో కుమడ, బాబుశాల, రూడకోట పంచాయతీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వంతెనను పరిశీలించి త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



## మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని డి ఆర్ డి ఏ పిడి ఎన్ వి ఎస్ ఎస్ మూర్తి అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని వెలుగు కార్యాలయం నందు జిల్లా మహిళా సమాఖ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని 18 మండలాల మహిళా%శ్రీ% సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పీడీ ఎన్ వి ఎస్ ఎస్ మూర్తి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి సంస్థలను ఏర్పాటు చేసి వారు అభివృద్ధి పడుతూ మిగిలిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తుంది అన్నారు ప్రతి మహిళ పారిశ్రామి వ్యాప్తంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి మహిళా సమాఖ్య సభ్యులు దోహదపడాలన్నారు ఈ కార్యక్రమంలో డిపిఎం ఐపి సంపత్ కుమార్ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కె అరుణకుమారి కార్యదర్శి పి పార్వతి ఫాతిమా డిపిఎమ్స్ సంపత్ కుమార్ జనార్ధన్ శ్రీనివాస్ హేమంత్ ఏపీఎమ్స్ త్రిమూర్తులు శ్రీనివాస్ ఆదినారాయణ నిర్మల కుమారి సీసీ శ్రీనివాస్ దుర్గ జిల్లాలో అన్ని మండలాల సమాఖ్య అధ్యక్షురాలు పాల్గొన్నారు



## బినామీ పేరుతో మరో అక్రమ నిర్మాణం!!

### అమలు కాని చట్టాలు??- చోద్యం చూస్తున్న అధికార గణం!!

### జోరుగా నిర్మాణాలు!?-ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్న ప్రజలు

హుకుంపేట / చీడికాడ నీలగిరి వార్తా ప్రతినిధి

చట్టాలను తెరచాటుకు పంపి అక్రమార్కులకు అధికారులు సహకరిస్తుండగా అక్రమార్కులు బినామీ పేర్లతో దర్జాగా భవంతులు నిర్మాణం చేపడుతున్నారు. అల్లూరి జిల్లాలో చట్టాలు అక్రమార్కులకు చుట్టాలుగా మారుతున్నాయని ఆరోపణలు లేకపోలేదు. పైసలిస్తే చాలు ఎటువంటి చట్టమైన అక్రమార్కులకు చుట్టాలుగా మారిపోతున్నాయి అనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రం కావడంతో ఈ ప్రాంతంలో అక్రమాల జోరు అధికంగా పెరిగిపోతున్నాయని అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి.అల్లూరి జిల్లా హుకుంపేట ప్రధాన కేంద్రంలో గిరిజనేతరుడు బినామీ పేరుపై మరో అక్రమ కట్టడానికి రంగం సిద్ధం చేస్తున్నాడు. చేయడం కాదు ఇప్పటికే అక్రమ గృహ నిర్మాణానికి కాంట్రాక్టర్లకు గుత్త కూడా ఇవ్వడం జరిగింది. అయితే నేడు నిర్మాణం చేపడుతున్న నాన్ ట్రైబ్ కీ గిరిజనుల హక్కులు, చట్టాలు సంబంధిత అధికారులతో పనిలేదు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాల పక్కన ఉన్న ప్రభుత్వ భూములు భూకబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టి లక్షలాది రూపాయలకు అమ్ముకున్నాడు. మరి గిరిజనుల హక్కులు,చట్టాలు ప్రకారం అక్రమ నిర్మాణం చేపట్టకూడదు అటువంటిది ఇక్కడ ఈ నాన్ ట్రైబ్ భూకబ్జా లతో పాటు అక్రమ నిర్మాణాలతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం గిరిజనుల హక్కులు చట్టాలు కాలరాయడంలో ఇతను దిట్టనే చెప్పాలి. గతంలో స్కూల్ ప్రక్కన అక్రమ నిర్మాణం చేపడుతున్నప్పుడు స్వయానా అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసిన యధావిదిగా నిర్మాణం పూర్తిచేసి అద్దెలికిచ్చిన ఘనత ఇతనికే దక్కుతుంది. నేడు ఇతనికి ప్రధాన రహదారిపై సుమారు 5 షాపులు ఒక ఇల్లు ఉన్నాయి. నేడు బహుళ అంతస్తులు మేడ కట్టేందుకు ఒక బినామీని ఏర్పరచుకొని నేడు పిసా వారి అనుమతులు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు,ప్రయత్నాలు చేయడం కాదు వారి దగ్గర కూడా అంగీకార పత్రం పొందుతాడు ఎందుకంటే రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుడు కనుక అయితే విశ్వసనీయమైన సమాచారం మేరకు ఇతను బినామీని పెట్టినప్పటికీ ఇతను ఇల్లు కడుతున్న విషయం ఇప్పటికే గుర్తించిన పలువురు గిరిజనులు గిరిజనుల హక్కులు చట్టాలను కాల రాస్తున్న ఇతనికి గుణపాఠం చెప్పేందుకు తనకున్న ఆస్తులు ఇతను అమ్మిన వాటి కోసం స్థానిక పి ఓ కలెక్టర్కు ఫిర్యాదు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ తరుణంలో పీసా కమిటీ వారు సంబంధిత అధికారులు గుర్తించుకోవాల్సిన ముఖ్య విషయం ఏమిటంటే నేడు ఈ నాన్ డ్రైవ్ కడుతున్న నిర్మాణం అతనిదే ఇది కేవలం బినామీ పేరు మభ్యపెట్టి కడుతున్నారనే విషయం గుర్తించాలి గుర్తించడం కాదు ఇది వాళ్లకు కూడా తెలుసు దీనికి ఏమైనా అంగీకార పత్రాలుగాని సంబంధిత అధికారులు గానీ ఇస్తే తప్పనిసరిగా దీనిపై రచ్చ జరిగే అవకాశం కూడా ఉంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ నాన్ ట్రైబ్ గిరిజన హక్కులు చట్టాలను కాలరాస్తూ వాటిని తుంగలోకి తొక్కి ఇన్ని చేస్తున్నా మౌనంగా ఉండడం ఒకవైపు అయితే మరోవైపు గిరిజన హక్కులు చట్టాలు కాపాడుతామని హామీలు ఇచ్చిన రాజకీయ నాయకులు అధికార యంత్రాంగం మౌనం వహించడం వెనక అంతర్యం ముడుపుల లేక నిర్లక్ష్యమా అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



## ప్రభుత్వ ఆసుపత్రికి ఆక్సిజన్ సిలిండర్లు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

విధ్యా వైద్య రంగాలలో దాతల సహకారం అవసరమని, దాతలు ముందుకు వచ్చి ప్రజల అవసరాలపై దృష్టి సారించడం అభినందనియ్యమని కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో సేవా కార్యక్రమం జరిగింది. ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్ గెడ్డం విలియమ్స్ 4 లక్షల విలువ గల 16 ఆక్సిజన్ సిలెండర్స్ ఆసుపత్రికి విరాళంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవల విషయంలో ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నప్పటికి మౌళిక వసతుల కల్పనలో దాతల సహకారం ఎనలేనిదని చెప్పారు. ప్రజల వినియోగార్థం అందించిన ఆక్సిజన్ సిలెండర్స్,, గ్రామాలలోని పీహెచ్ లలో రోగులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎఫ్రాయీము గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ యాజమాన్యాన్ని అభినందించారు.ఎఫ్రాయీము గ్రూప్ ఆఫ్ ఎండీ ఇండస్ట్రీస్ గెడ్డం మనిస్సే మాట్లాడుతూ గతంలో ఆసుపత్రిలో ఆక్సిజన్ అందుబాటులో లేక ఒక వ్యక్తి మృతి చెందడం కళ్ళారా చూసి చలించి తన కుమారుడు ఆసుపత్రికి ఆక్సిజన్ సిలెండర్స్ విరాళంగా అందించినట్లు చెప్పారు. తమవంతుగా




నియోజకవర్గంలోని ప్రజా సేవా కార్యక్రమాలను విధ్యా వైద్య సహాయాలు అందిస్తున్నట్లు చెప్పారు. కొవ్వూరు నియోజకవర్గ ప్రభుత్వ ఆసుపత్రిలలో ఆక్సిజన్ అవసరమైతే అందజేస్తామని తెలియజేశారు.గెడ్డం మధుబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మునిసిపల్ చైర్మెన్ భావన రత్నకుమారి, సురపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, బర్ల శ్రీనివాస్, పోచవరం సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్, క్రిష్టియన్ కౌన్సిల స్టేట్ పొలిటికల్ వింగ్ ప్రెసిడెంట్ కొల్లి. సాక్షిబాబు, బిషప్ కె. జోసఫ్, జెవి . విల్సన్ రాజు, కొడమంచిలి సంతోష్ పాల్గొన్నారు

# మానవ అక్రమరవాణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఇంటర్నెట్ లో జరిగే సైబర్ క్రైమ్స్ తో చాలా జాగ్రత్తగా ఉండాలి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మానవ అక్రమ రవాణా ఒక హీనమైన నేరమని, మనుషులను అమ్మడం లేదా కొనడం లాంటి అనైతిక చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఏ హెచ్ టి యు ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్ హెచ్చరించారు. శుక్రవారం మానవ అక్రమ రవాణా విభాగం ఏ హెచ్ టి యు వరంగల్ పోలీస్ కమిషనరేట్ వారి ఆధ్వర్యంలో రిషి హై స్కూల్, ఎల్లంబజార్, వరంగల్ నందు సుమారు 150 మంది విద్యార్థినులకు మానవ అక్రమ రవాణా పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్స్ శ్రీమతి రేవతి, శ్రీ రాజు గార్ల అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా వచ్చిన మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఏ హెచ్ టి యు ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్ మాట్లాడుతూ 10 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు చాలా కీలకమని ఇలాంటి కిషోర్ దశలోనే ప్రలోభాలకు గురై ఇతరుల చేతుల్లో మోసపోయే అవకాశం ఉంది గనుక అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందని తెలియజేశారు. బాలలు ఏ విషయమైనా తల్లిదండ్రులతో పంచుకునే స్నేహపూర్వక వాతావరణము ఏర్పర్చుకోవాలని , అపరిచితులను నమ్మకూడదని, మొబైల్ వాడకం తగ్గించాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవడానికి జీవన నైపుణ్యాలు




అలవర్చుకోవాలని చెప్పినారు. ముఖ్యంగా పిల్లలను భిక్షాటన చేయించడం, మాదక ద్రవ్యాల సరాపరకు వాడుకోవడం, బాల కార్మికులుగా మార్చడం, యుక్త వయసులోకి వచ్చిన వారిని అనైతిక చర్యల్లోకి దింపడం, బాల్య వివాహాలు వంటివి మీ దృష్టికి వస్తే డయల్ 100 గాని, 1098 నెంబర్ కు గాని కాల్ చేసి సమాచారం అందించాలనిపిలుపునిచ్చారు 1098 , 100 , 1930 టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కల్పించారు. ఈ అవగహన కార్యక్రమం లో సుమారు150 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ ఏ హెచ్ టి యు సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ భాగ్యలక్ష్మి, పీసీ శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వనం వారి కృష్ణాపురంలో భట్టి విక్రమార్క పేరుతో ప్రత్యేక పూజలు

**ముదిగొండ,అక్టోబర్ 10,నీలగిరి వార్త.**

ముదిగొండ మండలం వనం వారి కృష్ణాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేరుతో ప్రత్యేక పూజలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దూప దీప నైవేద్యం పథకం ఈ ఆలయానికి వర్తింప కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.పూజారి బొర్రా శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ సత్య సాయి ఆలయాల్లో హోమాలు, అర్చనలు, దీపారాధనలు జరిగాయి.గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి, ఆంజనేయ స్వామి దేవాలయాల నిర్వహణ కోసం కొత్త కమిటీని ఏర్పాటు చేశారు.కమిటీ సభ్యులు నెల్లూరు గోవిందరావు, గొట్టా వీరయ్య, ముదుసు సీతారాములు, కన్నోజు అప్పారావు, బత్తుల సీతయ్యలు.
దూప దీప నైవేద్యం పథకం అమలు కావడానికి సహకరించిన మల్లెల అజయ్‌ను కమిటీ సన్మానించింది.గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి తిరపయ్య, బత్తుల వెంకటరావు, ఏటుకూరి వెంకటేశ్వర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.మహిళా భక్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని పూజల్లో భాగమయ్యారు.పూజలతో గ్రామం మొత్తం భక్తి వాతావరణంలో మునిగిపోయింది.



# బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు విధించిన స్టే కు నిరసనగా నర్సంపేటలో రాస్తారోకో ధర్నా.

## బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజిస్ట్రేషన్ల పై హైకోర్టు విధించిన స్టే ను నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం వరంగల్ రోడ్ లో ఉన్న నర్సంపేట పట్టణంలోని తెలంగాణ అమరవీరుల జంక్షన్ లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టు బీసీ రిజిస్ట్రేషన్ల పై స్టే విధించడం అగ్ర కులాల నాయకుల కుట్రలో భాగమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అన్ని రాజకీయ పార్టీలతో అసెంబ్లీలో తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపి రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లు అమలు చేసే విధంగా బిల్లును కేంద్రానికి పంపడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం ఆ బిల్లును పార్లమెంటులో చర్చించకుండా నిర్లక్ష్యం చేయడం జరిగిందనిఅన్నారు. స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ల జీవో 9ను రద్దు చేయాలని రెడ్డి జాగృతి నాయకులు హైకోర్టులో పిటిషన్ వేయడంతో 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం బీసీ రిజిస్ట్రేషన్లకు వ్యతిరేక కుట్ర జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులాల వారిగా కులగణన చేపట్టి బీసీల జనాభా 56 శాతానికి పైగా ఉందని చట్టబద్ధంగా తేల్చిన అగ్ర కులాల నాయకుల చొరవతో బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా రెడ్డి జాగృతి పేరుతో ద్రోహులు హైకోర్టు లో పిటిషన్ వేసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్ర కులాల జనా భా 6 శాతం కూడా లేకున్నా ఈడబ్ల్యూఎస్ తో 10 శాతం రిజర్వేషన్లు ఏలా అమలు చేయటం జరుగిందని ప్రశ్నిం చారు. తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమ లు కావాలంటే రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన



బీసీ నాయకులు పార్టీలకు అతీతంగా పోరా డాలని సూచించారు. అదే విధంగా బీసీ కులాలకు చెందిన వారు పార్టీ జెండాలను పక్కన పెట్టి బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఐకమత్యంతో పోరాటం చేసి రిజర్వేషన్లను సాధించుకోవాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు బీసీల ఓట్లు కావాలంటే బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో మద్దతు తెలపడంతో సరిపోదని బయట కూడా మద్దతు తెలిపితే పార్టీలకు మనగడ ఉంటుందని హెచ్చరించారు. ఇది ఆరంభం మాత్రమే భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసుకుంటూ పెద్ద ఎత్తున ఉద్యమం చేసి 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు ఆయా పార్టీల్లో ఉన్న బీసీలు పార్టీ జెండాలను పక్కన పెట్టి పోరాడాలని అన్నారు. రాస్తారోకో ధర్నా చేస్తున్న బీసీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ముద్రబోయిన రమేష్ ముదిరాజ్ జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా సహాయ కార్యదర్శి మట్ట రమేష్ యాదవ్, బీసీ జిల్లా నాయకులు డ్యాగం శివాజీ, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శిలు గాండ్ల శ్రీనివాస్, భేతి భాస్కర్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజ్ గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్, ఉపాధ్యక్షుడు చొప్పరి భాస్కర్ ముదిరాజ్, యూత్ మండల అధ్యక్షుడు బండారి ఉదయ్ కిరణ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, కార్యదర్శి చామంతుల రమేష్ ముదిరాజ్, చెన్నారావుపేట టౌన్ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, మహిళా ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవి మహిళా నాయకురాలు వైనాల రజిత, గొర్రె వినయ్ ముదిరాజ్ శ్రీకాంత్, ల్యాగల ప్రవీణ్ కుమార్, సింగనబోయిన నవీన్ లతో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు పెట్టిన కార్పొరేటర్ కుటుంబం

**తప్పుడు రిపోర్ట్ వ్రాసిన వార్డు ఆపిసర్ రవీందర్**

1) అద్దె ఇంట్లో ఉంటున్న కార్పొరేటర్ గారు,
2) వృత్తి నిత్య రోజువారి కూలిగా చేర్చిన వార్డ్ ఆఫీసర్
3)లిస్ట్ 1లో చేర్చటం ఇది హైలెట్ అసలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



Applicant Details

| | | | |
|---|---|---|---|
| Application Number : | 290137/5060433 | House site available for family member: | -- |
| Applicant Name: | BARIABOINA Uma | House site in applicant's name: | Yes |
| Applicant Father/Husband Name: | BARIABOINA Damodar | House site plot area (Sq.yds): | 150 |
| Ration Card: | 369400275143 | Relationship with Applicant: | - |
| Aadhaar No: | ********3485 | Years residing in city/town: | 20 |
| Applicant Mobile Number: | ******7738 | Education Qualification: | - |
| Scheme Name: | - | Occupation of Bread winner: | Daily Wage Labour |
| Present Residential Status: | Rent | Religion: | - |
| Type of Wall: | Brick | Special Interest Group: | Landless Agricultura Labour |
| Type of Roof: | RCC Roof | Age: | -- |
| No.of Married couple residing: | 1 | Gender: | Female |
| Ownership Document: | Electricity Bill | Caste: | BC |
| Own House Site: | Yes | House/Flat/Door No: | 20-10-23 Khila Warangal |
| Survey No/Plot No: | 20-10-23 Khila Warangal | Village Name: | Ward no-38 |
| Plot Details: | 20-10-23 Khila Warangal | Mandal Name: | Warangal Municipal Corporatio |
| Colony/Village/Town: | Ward no- 38, -, - | District Name: | Warangal |
| Street Name/Road No: | Middle Fory | | |

Family Details:

పేదలకు కేటాయించే ఇందిరమ్మ ఇళ్ల పథకంపై వరంగల్‌లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఓ మహిళ కార్పొరేటర్ తన భర్త పేరుతో ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేయడంతో నగరంలో చర్చ మొదలైంది. సొంత ఇల్లు, కారు ఉన్న ప్రజాప్రతినిధి హోదాలో ఉంటూ ప్రభుత్వం కేటాయించే పేదల ఇల్లు కోసం దరఖాస్తు చేయడం సరికాదని పలువురు విమర్శిస్తున్నారు. పేద ప్రజల హక్కులను సొంత స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సమంజసం కాదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో వారు పెట్టుకున్న దరఖాస్తును సంబంధిత అధికారులు అప్రూవ్ చేయించినట్లు సమాచారం? ఈ ఘటనపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆర్థికంగా స్థిరపడిన వారిని పథకాల కోసం అనుమతించడం సరైనదా, పేదల హక్కులను దోచుకోవడమేనా అని.స్థానిక ప్రజలు ఈ వ్యవహారంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజాప్రతినిధి హోదాలో ఉండి, సొంత ఇల్లు కలిగి ఉండి కూడా ప్రభుత్వ పేదలకు కేటాయించే ఇండ్లకు అర్హత కోరడం పేదవర్గాలను ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ ఘటనపై పేద ప్రజలు “మా కోసం ఉన్న పథకాలను అధికార ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవడం తగదు?” అంటూ ప్రశ్నిస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**100 శాతం వైద్య సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ ద్వారా నమోదుప్రభుత్వ ఆసుపత్రుల లో ప్రసవాల సంఖ్య పెంచాలి- నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలువైద్య,, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్10:**

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పి. హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ చేసి 100 శాతం మానిటరింగ్ చేయాలని అన్నారు. ప్రసవ సమయంలో తల్లి మరణాలకు సంబంధించి కేసులు పరిశీలిస్తే రెండవ ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేసుకున్నట్లు తేలిందని, దీనికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. గత సంవత్సర కాలంగా ప్రతి ఆశా కార్యకర్త పరిధిలో మొదటి, రెండు ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రులలో జరిగిన కేసులు పరిశీలించి రిపోర్టు అందించాలని, దీనికి గల బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని, ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా




చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. అధికంగా సి సెక్షన్ జరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల పై నిఘా పెట్టాలని, ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు. జిల్లాలో అనవసరంగా సి సెక్షన్ డెలివరీలను చేసే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆశా కార్యకర్తలు ప్రతి గర్భిణీ స్త్రీ ను ఫాలో అప్ చేస్తూ ఉచితంగా మన ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి పి. హెచ్.సి. పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు. ప్రతి పి. హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి. పాత్ర ఎంత ఉండాలో నిర్దేశించుకోవాలని అన్నారు. ప్రతి పి. హెచ్.సి. పరిధిలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. గత సంవత్సరం కంటే 58 శాతం డెంగ్యూ కేసులు నేడు తగ్గాయని, దీనికి కృషి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. పారిశుద్ధ్య సమస్యల వల్ల కేసులు అధికంగా నమోదవుతున్న గ్రామాల జాబితా అందించాలని అన్నారు. టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి. హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు. డయాగ్నోస్టిక్ హబ్ నిర్వహణకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని, ప్రతి రోజూ పూర్తి సామర్థ్యంతో టీ-హబ్ పని చేయాలని అన్నారు.పి. హెచ్.సి. పరిధిలో సికిల్ సెల్ అనీమియా క్యారియర్స్ కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, వివిధ ప్రోగ్రాం అధికారులు, వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ పథకం గడువు పొడిగింపులో ఫలించిన

**ఎంపీ డా. కడియం కావ్య విజ్ఞప్తి.**
**పనులు పూర్తిచేయడానికి కొత్తగా డిసెంబర్ 31, 2025 వరకు సమయం ఇచ్చిన కేంద్రం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



స్మార్ట్ సిటీ పథకం కింద వరంగల్, హనుమకొండ నగరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు మరో అవకాశం లభించింది. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య నిరంతర కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ పథకం గడువును డిసెంబర్ 31, 2025 వరకు పొడిగించింది.ఇప్పటికే పలు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, పబ్లిక్ సౌకర్యాల భవనాలు, సరస్సుల అభివృద్ధి వంటి పనులు తుదిదశకు చేరుకున్నాయని అధికారులు తెలిపారు. ఈ పనులు పూర్తికావడానికి మరికొంత సమయం అవసరమని ఎంపీ కడియం కావ్య జులై 31వ తేదిన పార్లమెంట్‌లో కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు వివరించారు.గతంలో కూడా సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి స్మార్ట్ సిటీ పనుల గడువును పొడిగించాలని కేంద్రాన్ని కోరిన ఎంపీ కడియం కావ్య ఆ విజ్ఞప్తి ఫలితంగా మార్చి 2025 వరకు గడువు లభించగా, తాజాగా మరోసారి ఎంపీ డా. కడియం కావ్య కృషితో డిసెంబర్ 2025 వరకు పొడిగింపును కేంద్రం మంజూరు చేసింది.ప్రస్తుతం పెద్ద వడ్డేపల్లి చెరువు సుందరీకరణ నిలిచిపోయింది. ఈ పనుల్లో గ్రీనరీ, లైటింగ్, ల్యాండ్ స్కేపింగ్, పాత్ వే, వాకింగ్ ట్రాక్, స్వాగత తోరణాల ఏర్పాటు ఉన్నాయి. హనుమకొండలోని పద్మాక్షిగుట్ట, ఎన్జీవోస్ కాలనీలలో సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ పనులు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ పనులు పూర్తి చేయాల్సి ఉంది. వరంగల్‌లోని పోతన రోడ్డు పాపయ్యపేటలలో నిలిచిపోయిన స్టోర్మ్ వాటర్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ కీలకమైన ప్రాజెక్టులో సుమారు 12 కోట్ల విలువైన గ్రీనరీ పనులు, పోతన రోడ్డులో స్వాగత తోరణం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను చేపట్టాల్సి ఉందని ఎంపీ తెలిపారు. కరీమాబాద్ దసరా రోడ్డు, రంగశాయిపేట-ఉర్సు, కరీమాబాద్‌లలో స్మార్ట్ రోడ్ల కింద పాత్ వేలు, లైటింగ్, గ్రీనరీ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షలు నిర్వహించి వేగవంతం చేయాలని ఎంపీ డా కడియం కావ్య సూచించారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించి యార్డ్ లో మొక్కజొన్న, పప్పుధాన్యాలు, పత్తి రైతులతో సంభాషించారు. మొక్కజొన్న నాణ్యతను, పత్తి రైతుల లాట్ ధరలను పరిశీలించారు. ఊహించని వర్షాల కారణంగా పత్తి పంట నాణ్యత దెబ్బతిందని, ఈ సమస్య కారణంగా తేమ శాతం 12% నుండి 20%కి పెరిగిందని, పత్తి రైతులు ఎం ఎస్ పి సేకరణను ప్రారంభించాలని కలెక్టర్ ను కోరారు. మార్కెట్ యార్డ్‌లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిసిఐ కార్యకలాపాలు, ఎం ఎస్ పి వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. హెల్ప్ డెస్క్ సౌకర్యాన్ని ఏర్పాటుచేసి రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను తీసుకురావడానికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చలువ పందిళ్ళు వంటి తాత్కాలిక షెడ్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, సెక్రటరీ 2, యార్డ్ సిబ్బంది, చాంబర్ ఆఫ్ కామర్స్ పరిశ్రమ సభ్యులు హాజరయ్యారు.



# బీసీ ల ఆత్మగౌరవం దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్.వన్నాల వెంకటరమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బీసీ సమాజానికి క్షమాపణలు చెప్పాలి. అందరి ముందు నేను నిన్ను కొట్టినట్టు నటిస్తా నీవు ఏడ్చినట్టు నటించు అన్నట్లు ఉంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరు. బీసీ సమాజంతో నాటకలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పటికైనా బీసీ ఎమ్మెల్యేలు ఎంపీలు రాజీనామా చేయాలి. లినిన్న బీసీ రిజర్వేషన్ల జీవోను స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ అమలను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసే విషయం సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులకు ముందే తెలుసు కావాలనే తెలంగాణ ప్రజలతో నాటకాలు ఆడుతు. ఎన్నికల పేరుతో కాలయాపన చేస్తూ పబ్బం గడుపు కుంటు, ఎన్నికలను దాటవేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం. భారతదేశ చరిత్రలో సుప్రీంకోర్టు, హైకోర్టు నోటిఫికేషన్ వచ్చిన తర్వాత స్టే ఇచ్చిన దాఖలలు ఎప్పుడు ఇవ్వలేదు మొట్ట మొదటి సారిగ అది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి కే దక్కింది. లి60 సంవత్సరాలు ఈ దేశాన్ని పరిపాలించినటువంటి కాంగ్రెస్ పార్టీ, బీసీల మీద ఎప్పుడు ప్రేమ చిత్తశుద్ధి చూపలేదు బీసీలు అంటే ఒక ఓటర్లుగా చూసింది తప్ప వాళ్ళ అభివృద్ధికి పాటుపడలేదు, లిభారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే బీసీల కు అండదండగా ఉంటూ బీసీలలో సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యం తీసుకువచ్చింది కనుకనే ఈరోజు తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ బీసీల జపం చేస్తా ఉంది బీసీలను రాజకీయంగా ఆర్థికంగా అణగదొక్కడం కోసమే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎలక్షన్ల పేరుతో ఒక డ్రామా చేస్తుంది మీకు దమ్ముంటే చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ 42 శాతం ప్రకారం బీసీ ఎమ్మెల్యేలను బీసీ మంత్రులను చెయ్యండి అప్పుడు తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్ముతారు తప్ప ఇట్లాంటి డ్రామాలకు బీసీలు విచ్ఛిన్నం కారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేసి బీసీనీ ముఖ్యమంత్రి చేయాలి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై న్యాయస్థానం స్టే ఇవ్వడం సరికాదు నోటిఫికేషన్ ఉన్న నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేయద్దు సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్న స్టే విధించడం బీసీ హక్కులను కాల రాసింది కాంగ్రెస్ ప్రభుత్వం రెండు మూడు రోజులు సమగ్రంగా విచారించాల్సి ఉన్నప్పటికీ



హడావిడిగా ఎందుకు తీర్పు ఇచ్చారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయపరమైన లొసుగులు సవరణలు చేసుకొని ఎన్నికలు అదే సమయానికి సజావుగా జరిగేటట్టు చూసి తెలంగాణ ప్రభుత్వం ప్రజల యొక్కవిశ్వాసాలను ప్రతిష్టను హుందాతనాన్ని కాపాడాలి. బీసీ లంతా ఈ సమయంలో కలిసికట్టుగా ఈ ప్రభుత్వం మీద పోరాడి మన రిజర్వేషన్లు సాధించుకోవాలని అన్నారు.

# సమాచార హక్కు చట్టం ద్వారా సుపరిపాలన మార్గం

## - డాక్టర్ శ్రీధర్ సుమన్, డి ఐ ఈ ఓ వరంగల్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆర్టీఐ ద్వారా ప్రజలకు సుపరిపాలన అందనుందని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. రాష్ట్ర సమాచార కమీషన్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వరంగల్ జిల్లాలోని పలు జూ. కళాశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తుండగా శుక్రవారం నాడు స్థానిక ఏవీవీ జూనియర్ కళాశాలలో పోటీలను పరిశీలించారు. విద్యార్థులకు అవగాహన, చైతన్య కార్యక్రమం నిర్వహించారు. "ఆర్టీఐ ద్వారా సుపరిపాలన" అనే అంశం పై జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల్లో సమాచార హక్కు చట్టం-2005 పై వ్యాసరచన తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు . డిఐఈఓ డా. శ్రీధర్ సుమన్ తెలిపారు. ఏవీవీ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న వ్యాసరచన లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ " సమాచార హక్కు చట్టం-2005 అనేది ప్రజలకు సమాచారాన్ని పొందడంలో వజ్రాయుధంగా ఉపయోగ పడుతుం దని అన్నారు. ఈ చట్టం అమల్లోకి వచ్చి 20 సం. పూర్తయినందున ప్రభుత్వం పలు అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. ప్రభుత్వ పరంగా చేపడుతున్న పలు కార్యక్రమాలు, నిధుల కేటాయింపు తదితర అన్ని వివరాలు ఆర్టీఐ ద్వారా పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భుజేందర్, కార్యక్రమ నిర్వాహకులు ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస రావు, అధ్యాపకులు అనిత, శ్రీధర్, జి శ్రీనివాస్ ,ఎస్ సంజీవ ,బి గోపి తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విజేతలను అభినందించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో విజయం సాధించిన విద్యార్థులను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అభినందించారు. ఆదివారం కనకదుర్గ కాలనీలో ఎంపీ కార్యాలయంలో హనుమకొండ మైనార్టీ గురుకులంలో ఇంటర్ చదువుతున్న మహమ్మద్ ఆసియా, కొత్తవాడ గోల్డెన్ కిడ్స్ హై స్కూల్ చదువుతున్న మహ్మద్ ఇర్ఫాన్ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డులో బంగారు పతకం సాధించిన విద్యార్థులను ఎంపీ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మన ప్రాంతానికి చెందిన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణం అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. విద్యార్థుల కృషి, పట్టుదల, శిక్షకుల మార్గదర్శకత వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంచుతాయని, భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఎంపీ సూచించారు.



# కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టర్లతో

## సమీక్ష జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న ఖరీఫ్ 2025-26 సీజన్లో ధాన్యం సేకరణ పై మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టర్లతో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పీ సీఈఓ ఇంచార్జ్ డీఆర్డీఓ రాంరెడ్డి, డి ఏ ఓ అనురాధ డీసీఓ నీరజా, డీసీఎస్ఓ కిష్టయ్య డియం సంధ్యారాణి, డీఎంఓ సురేఖ, ఆర్టీవో శోభన్ లీగల్ మెట్రోలజీ మనోహర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల నుండి ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని, కొనుగోలు కేంద్రాల్లో సరియైన తూకం , తేమ శాతం, రవాణా, నిల్వ వంటి అంశాలలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిల్లర్లు ధాన్యాన్ని సమయానికి దిగుమతి చేసుకోవలనని సూచించారు, లారీ ట్రాన్స్‌పోర్టర్లు సకాలంలో రవాణా ఏర్పాట్లు చేసి, రైతుల ధాన్యం ఎక్కడా ఆగకుండా చూడాలని సూచించారు. ఈ ఖరీఫ్ సీజన్లో దాదాపు వరి ధాన్యం రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా వేయగా అందుకు గాను 266 ధాన్యం కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయడమైనది ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సంబధిత అధికారులను ఆదేశించారు. రైతులకు వరి ధాన్యం తేమ శాతం పై అవగాహన కల్పించేందుకు గ్రామపంచాయతీ లలో రికార్డింగ్లు వేయించినట్లయితే కొంతవరకు రైతులకు అవగాహన కలిగించిన వాళ్ళం అవుతామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ లో ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున కొనుగోలు సెంటర్లను గతంలో కంటే 65 కొనుగోలు కేంద్రాలు ఎక్కువ పెంచడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా లారీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లకు కూడా ధాన్యం రావాణ కొరకు వాహనాలు పెంచాలని ముందస్తు జాగ్రత్తల నిమిత్తం తగు సూచనలు ఇవ్వడమైనది. సమీక్షలో పాల్గొన్న అధికారులు కొనుగోలు కేంద్రాల కార్యకలాపాలపై వివరణ ఇచ్చారు. కలెక్టర్ గారు సంబంధిత శాఖలు సమన్వయంతో వ్యవహరించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ గన్ని బ్యాగులు మరియు టార్పాలిన్ ముందస్తు జాగ్రత్తల నిమిత్తం అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులని ఆదేశించారు.




మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారెంటీ తప్పనిసరి అని మిల్లర్లు వారి మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం బ్యాంకు గ్యారంటీ చెల్లించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్యాడీ క్లీనర్లు,టార్పాలిన్ సమస్యలు రాకుండా,ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డిఎంఓ సురేఖను ఆదేశించారు. ట్రాన్స్పోరటేషన్ బర్దాను సమస్య రాకుండా చూడాలని %సఎ% ని, మరియు రైస్ మిల్లర్ల ట్యాగింగ్ విషయం లో ఎలాంటి సమస్యలు తేలేతత్తకుండా చూడాలని %ణజూా% ను ఆదేశించారు. పిపిసి సెంటర్లను గతంలో 103 సెంటర్ల గాను ప్రస్తుతం 47సెంటర్లను పెంచి మొత్తం 150 సెంటర్లు ఏర్పాటు ప్రణాళిక సిద్ధం చేశామని, ట్రక్ షీట్ లేని వాటిని లోడింగ్ చేయకూడదని ప్యాడి క్లీనర్ ద్వారా క్లీన్ చేసిన ధాన్యాన్ని సెంటర్లోకి వచ్చేలా చూడాలని డి సి ఓ నీరజ పేర్కొన్నారు జడ్పీ సీఈవో ఇన్చార్జ్ డిఆర్డిఓ రామిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం పంట అంచనా మేరకు ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున సెంటర్లను పెంచి త్వరగా ధాన్యం సేకరణ చేసేందుకు సెంటర్ నిర్వాహకులకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సరియైన సమయానికి హార్వెస్ట చేసేలా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోనెలా రవీందర్, కోశాధికారి ఇరుకు కోటేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణ తదితర రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న మైనర్ నిందితుడితో సహా ఇద్దరు అరెస్ట్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీల పాల్పడుతున్న ముగ్గురు నిందితుల్లో ఒక మైనర్ తో సహా ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేయగా వీరి నుండి 10గ్రాముల బంగారం, 13వేల రూపాయల నగదు, ఒక ద్విచక్ర వాహనాన్ని ఆత్మ కూర్ పోలీసులు స్వాధీనం చేసినట్లు పరకాల ఏసీపీ సతీష్ బాబు, మీడియా సమావేశం వెల్లడించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఇన్స్ స్పెక్టర్ సంతోష్ పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాలలో సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి బతిని రమాదేవి 42 డివిజన్లోని అంగన్వాడీ కేంద్రాలలో మేరవాడ రంగసాపేట రంగసాపేట ఫోర్ అంగన్వాడి కేంద్రాలలో సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించారు ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా కూడా అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసం ప్రతిజ్ఞ పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వినీత యశోద హైమావతి ఆశ ఆయాలు సరూప జయ ఏఎల్ఎంసి కమిటీ సభ్యులు పిల్లలు తల్లులు పాల్గొన్నారు.




# మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి బీమా చెక్కును అందించిన సీపీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రోడ్డు ప్రమాదం మరణించిన ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా 5లక్షల ప్రమాద బీమా చెక్కును కానిస్టేబుల్ భార్య కీర్తికి అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న పి. హతీరామ్ గత సంవత్సరం మే నెల 10వ తారీకున జరిగిన రోడ్డు ప్రమాదం కానిస్టేబుల్ హతీరామ్ మరణించాడు. ఈ సందర్బంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున అందజేయాల్సిన బెనిఫిట్ల ను సకాలంలో అందజేసేందుకు తగు చర్య తీసుకోవాల్సిందిగా సీపీ అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సూపరింటెండెంట్ యాకుబ్ బాబా, సహాయకుడు తులసి పాల్గొన్నారు.



# ఆర్.ఎస్.ఎస్ ఒక చారిత్రక అవసరం

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

1925లో నాగపూర్ లో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ 2025 విజయదశమికి వందేళ్లు పూర్తి చేసుకోబోతుంది. శతాబ్ది ఉత్సవాలకు చేరువవుతున్న ఈ శుభ సమయంలో "సంఘ వందేళ్ళ నిశ్శబ్ద ప్రయాణం" ఒకసారి గమనిద్దాం. దేశ వికాసం కోసం ఆర్ఎస్ఎస్ చేస్తున్న మౌన తపస్సుకి ఆధారం"నిత్యశాఖ". ఈ తంత్రముతో వ్యక్తి నిర్మాణం ద్వారా సాధించిన విజయాలు ఎన్నో... ఎన్నెన్నో....... నేడు దేశవ్యాప్తంగా సుమారు 70000 శాఖలు ఉంటాయి. అంతేకాకుండా దేశంలోని అన్ని జీవన రంగాలలో హిందూ ఆధారిత కార్యం నిర్మాణమై ఉంది. స్వయంసేవకుల వివిధ ప్రయత్నాల ద్వారా సమాజ జీవనంలో వచ్చిన మార్పులను మరియు విజయాలను ఉదాహరణమాత్రంగా కొన్నింటిని పరిశీలిద్దా%శీ%. "హిందువుగా గర్విస్తాను - హిందువుగా జీవిస్తాను"అనే స్వాభిమాన వాతావరణము నేడు దేశంలో నిర్మాణం అయింద. ప్రతి రోజూ మాతృభూమికి నమస్కరిస్తూ 'భారత్ మాతాకీ జై' అంటూ నేడు వేలాది గ్రామాలలో, పట్టణాలలో, లక్షలాదిమంది పలుకుతున్నారు.సాంస్కృతిక జాతీయత "హిందుత్వం" నేడు దేశంలో ప్రధాన కేంద్ర బిందువుగా మారింది. విశ్వకళ్యాణానికి, విశ్వమానవ సౌభ్రాతృత్వానికి హిందుత్వమే ఆశాజనకంగా ప్రపంచానికి నేడు కనిపిస్తుంది హిందూ సమాజం యొక్క ఆత్మవిశ్వాసము పెంపొందించబడి, సంఘటిత శక్తితో వివిధ సమస్యలను ఎదుర్కొని నిలబడే భయముక్త వాతావరణం సమాజంలో నేడు నిర్మాణం అయింది. సంఘ ప్రారంభంలో మొదలైన "స్వయం సేవకుల ద్వారా పర్వయాత్ర", దేశమంతటా పండగలలో, తిరునాళ్ళలో,పుష్కరాలలో కుంభమేళాలో మరియు వివిధ సందర్భాలలో దేశవ్యాప్తంగా అనేక చోట్ల సేవా రూపంలో నేటికీ కొనసాగుతుంది.స్వాతంత్ర్య సంగ్రామానికి ఆర్ఎస్ఎస్ సంపూర్ణ తోడ్పాటును అందించడమే కాకుండా, దేశ విభజన సమయంలో మతోన్మాదుల నుండి హిందువులను సంరక్షించడంలో ప్రధాన భూమిక పోషించింది. స్వాతంత్ర ప్రారంభ రోజులలో జమ్మూ కాశ్మీర్ భారత్ లో విలీనం కావడం మొదలుకొని, నేటి ఆర్టికల్ 370 రద్దు వరకు స్వయంసేవకులు పట్టు వదలకుండా జమ్మూ కాశ్మీర్ రక్షణకు కృషి చేశారు.పాకిస్తాన్ యుద్ధసమయంలో, చైనా దురాక్రమణ సమయంలో ఆర్ఎస్ఎస్ సైన్యానికి అండగా నిలిచి, ప్రాణ త్యాగాలకు సైతం వెనుకడుగు వేయకుండా దేశభూభాగాల సంరక్షణలో స్వయంసేవకులు ప్రధాన పాత్ర వహించారు.1975లో విధించబడిన ఎమర్జెన్సీని వ్యతిరేకిస్తూ, ప్రజాస్వామ్య సంరక్షణకు 40 వేలకుపైగా సంఘ స్వయంసేవకులు అజ్ఞాతంగా శ్రమించి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు. దేశంలో వరదలు, భూకంపాలు, సునామీ వంటి వివిధ ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు ఆర్ఎస్ఎస్ చేపట్టిన పునరావాస చర్యలు వివిధ సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివి జాతి చారిత్రక కట్టడాల సంరక్షణలో, జాతి మాన బిందువుల పునర్నిర్మాణం కొరకు సంఘ స్వయం



సేవకులు చేసిన ఉద్యమాలు సమాజంలో ఒక సామూహిక శక్తిని నిర్మాణం చేశాయి. ఫలితంగా నేడు "భవ్యరామమందిర నిర్మాణం" మన కళ్ళ ఎదుట నిలబడింజాతీయ జీవనంలో కార్మిక,కర్షక, విద్యార్థి , ఉపాధ్యాయ, ధార్మిక, మేధావి, మహిళ, విద్యా,సాహిత్య, సాంస్కృతిక, రాజకీయ, చారిత్రక, స్వదేశీ, న్యాయ, సేవ, సహకార, వినియోగ, సైనిక,పత్రిక మొదలైన రంగాలన్నింటిలో సంస్థలు స్థాపించబడి నేడు సంఘపరివార్ గా పిలువబడుతున్నవి. ఇవన్నీ దేశవ్యాప్తంగా జాతీయ భావ జాగృతిని నిర్మాణం చేసి, వ్యవస్థల్లో పరివర్తనకు దోహదపడినవి.1 నేడు సమాజ పరివర్తనకు ధర్మ జాగరణ, కుటుంబ ప్రబోధన్, సామాజిక సమరసత, గ్రామ వికాసం, గోసేవ, పర్యావరణం వంటి గతి విధులు ప్రారంభమయ్యాయి. దేశవ్యాప్తంగా వివిధ ప్రయోగాలు విజయవంతం అయ్యాయి.. శతాబ్ది ఉత్సవాలు వేళ పౌర విధులు, స్వదేశీ, కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత,పర్యావరణం అంశాలపై ప్రత్యేక దృష్టి నిలిపిన ఆర్ ఎస్ ఎస్ సామాజిక మార్పుకి "పంచ పరివర్తన్" పిలుపునిచ్చింది. ఆర్ ఎస్ ఎస్ అంటే సమగ్రత, ఆర్ ఎస్ ఎస్ అంటే సమన్వయం. ఆర్.ఎస్.ఎస్. అనేది ఒక చారిత్రక అవసరం. స్వయంసేవక్ ఏ పనినీ వదిలిపెట్టడు. స్వయంసేవక్ ఏ వ్యక్తిని వదిలిపెట్టడు. రండి- దేశ పునర్నిర్మాణ కార్యంలో మీరూ పాలు పంచుకోండి. విశ్వానికి మానవతా విలువలను పంచే మహాయజ్ఞంలో భాగస్వామ్యులం అవుదాం.



# ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**



గంగాధర మండలం మధుర నగర్ పంచాయతీ కార్యదర్శి అనిల్ లంచం తీసుకున్న సమయం లో రెడ్ అండ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.. గంగాధర మండలం పత్తికొండపల్లికి చెందిన లాస్య ఇందిరమ్మ ఇల్లు కోసం బాధితురాలు లక్ష రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయగా నెలరోజుల నుండి బిల్లు పెట్టుమని తిరుగుతూ విసుగుచెంది. నెల రోజులు దింపుకున్న తర్వాత 10000 రూపాయలు లంచం కావాలని అడిగినాడు బాధ్యతలు లాస్య 10000 రూపాయలు లంచం ఇచ్చే సమయంలో ఒకేసారి ఏసీబీ అధికారులు రెడ్ అండ్ గా పట్టుకోవడం ,కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది.

# నాణ్యత కోల్పోయిన రాజన్న లడ్డూ

## దీట్టం పై పట్టింపు లేదు- విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న ఆలయ లడ్డూను భక్తులు మహాప్రసాదంగా భావిస్తారు. ఒకప్పుడు రంగు, రుచి, వాసనలతో శుచి శుభ్రతలతో లడ్డూలు తయారయ్యేవి. రాజన్న లడ్డు పేరు వింటేనే జిహ్వాచాపల్యం కలిగేది. ప్రసాదంగా ఓ చిన్న లడ్డు ముక్కను నోట్లో వేసుకోగానే మహదానందం కలిగేది కానీ నేడు లడ్డు తయారీ పూర్తిగా మొక్కుబడి తంతుగా మారింది. బరువు తప్ప నాణ్యత కోల్పోయింది. లడ్డూ తయారీకి వాడాల్సిన దిట్టం కాగితాలకే పరిమితమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తయారీలో శుచి శుభ్రత పాటించడం లేదని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. మొత్తం మీద లడ్డు తయారీ ఓ మొక్కుబడి తంతుగా భావిస్తుండడం వల్ల రుచిలో రారాజుల ఓ వెలుగు వెలిగిన రాజన్న గుడి లడ్డూ ఒక్క బరువు తప్ప అన్నీ కోల్పోయి వెలవెలబోతోంది. ఇప్పుడు స్వీట్ లడ్డుకూ రాజన్న గుడి లడ్డుకూ పెద్దగా తేడా లేకుండా పోయింది పవిత్రత నాణ్యత కాపాడాలి

**విహెచ్పి జిల్లా సహాయ కార్యదర్శి గడప కిషోర్ రావు**

లడ్డు తయారీ పూర్తిగా వ్యాపారం గా మార్చేశారు. తయారీలో శుచి శుభ్రత పాటించడం లేదు భక్తుల మనోభావాలు పట్టించుకోకుండా ఆలయ అధికారులు ప్రసాదాల తయారీ లు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రసాదాల నాణ్యతపై భక్తులతో కలిసి ఉద్యమిస్తాం

# ఎన్నికల భయంతో బూటకపు నిర్ణయాలు తీసుకుంటోంది కాంగ్రెస్

## బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కౌశిక హరి

**నిలగిరి వార్త , పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 10 :**

కాంగ్రెస్ అంటే మోసం, ఎన్నికలను నవ్వులాటగా మార్చేసింది కాంగ్రెస్ పార్టీ అని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కౌశిక హరి తీవ్రంగా విమర్శించారు.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రహ్మణపల్లిలో పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"గత 15 రోజులుగా ఇవాళ రేపు ఎన్నికలు జరుగుతాయని ఆర్భాటాలు చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం," అని అన్నారు.హైకోర్టు ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు జరపాలని చెప్పినా, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని ఉద్దేశపూర్వకంగా వాయిదా వేసిందని ఆయన ఆరోపించారు. గ్రామ పంచాయతీలకు నిధులు రాక, నాయకులు లేకపోవడంతో పంచాయతీలు నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు,బీసీలకు కామారెడ్డిలో 50 శాతం రిజర్వేషన్ ఇస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ మరో మోసం. ఇదే తరహాలో ఆరు గ్యారెంటీలు కూడా ప్రజల మోసమే. 4000 రూపాయల పెన్షన్, మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ఎన్నికల తర్వాత మాట తప్పింది," అని విమర్శించారు.మాజీ సీఎం కేసీఆర్ బీసీలకు 37% రిజర్వేషన్ ఇవ్వాలనగా కోర్టు 27% మాత్రమే ఇవ్వాలని చెప్పింది. సుప్రీం కోర్టు కూడా 50% మించొద్దని తీర్పు ఇచ్చినా, కాంగ్రెస్ జీవోలతో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తోంది," అని అన్నారు.కాంగ్రెస్ గెలిచే సత్తా లేకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేస్తోందని, బూటకపు జీవోల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని



ఆయన ధ్వజమెత్తారు."కాంగ్రెస్ మోసాలను ఇక ప్రజలు నమ్మకూడదు. బీసీ వాదులు, ప్రజా సంఘాలు ఈ తీరును ఖండించాలి," అని కౌశిక హరి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బానోత్ తిరుపతి నాయక్, కొల్లూరి సతీష్, బొబ్బిలి మల్లేష్, గాజుల ప్రశాంత్ గౌడ్, నరహరి జగన్ రెడ్డి, కారుకూరి భరద్వాజ్, ఉప్పుల సందీప్, జాబు విజయ్, నేరెళ్ల అజయ్ గౌడ్, మొరుకుంట్ల అరవింద్, దొబ్బాల తిరుపతి, చల్ల సిద్దు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు పురుమల్ల జన్మదిన వేడుకలు

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

కరీంనగర్ లో ప్రజానాయకుడు పురుమల్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు పురమల్ల శ్రీనివాస్ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల ఆదరణ అభిమానులు పొందుతూ రాజకీయంలో ప్రజా సమస్యలపై పోరాడిన యోధుడు పురమల్లశ్రీనివాస్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన పురమళ్ళ ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు ఎంపీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రులు బండి సంజయ్ కుమార్ కు గట్టి పోటీ ఇచ్చిన పురమల్ల శ్రీనివాస్ బొమ్మకల్ గ్రామంలో జన్మించి గ్రామ సర్పంచిగా పోటీ చేసి విజయం సాధించిన పురమల్ల శ్రీనివాస్ రాజకీయంలో ప్రవేశించి ప్రజల సమస్యలపై పోరాటం చేసిన నాయకుడిగా ప్రజల మధ్యలో నిలిచాడు. ప్రజల పట్ల ఉన్న ఆప్యాయత సేవా భావం ఈ వేడుకల్లో కనిపించింది.. జన్మదిన వేడుకలు జరిపిన అభిమానులు పర్వతం మల్లేశం, బాలాత్రి శంకర్ , అంజయ్య, కందుల సాగర్, రవి దాసరి సతీష్ ,ఆసీన భార్గవి, గంగయ్య గౌడ్ ,వేణు తదితరులు పాల్గొన్నారు.





# బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నది రెడ్డి వర్గమే

# బత్తుల మహేందర్ యాదవ్ తీవ్ర విమర్శలు

రెడ్డి నాయకులకు బీసీల ఓట్లు అడిగే హక్కు లేదు - బీసీల ఐక్యతకై అయన పిలుపు - మీా చీశీ 9 పై కేసుల వెనుక రెడ్డి రాజకీయ నేతల చేతులు బీసీ సంక్షేమ సంఘం ఆరోపణలు బీసీలకు ద్రోహం చేసిన పార్టీలను బహిష్కరిస్తాం "జై బీసీ జై జై బీసీ" నినాదాలతో హైకోర్టు తీర్పుపై నిరసన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీల విద్య, ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లను అడ్డుకున్నది రెడ్డి వర్గమేనని అయన పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి అడ్డంకిగా మారిన కొంతమంది రెడ్డి నాయకులు ఇకపై బీసీల ఓట్లు అడిగే హక్కు లేరని ఆయన స్పష్టం చేశారు. వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల బిల్లు (జీవో %మీా చీశీ%.9) పై స్టే వచ్చేంతవరకు రెడ్డి సంఘ నాయకులే బీసీలకు వ్యతిరేకంగా కోర్టు కేసులు వేసినట్లు, ఆ కేసుల వెనుక రెడ్డి రాజకీయ నాయకులే ఉన్నారని ఆయన ఆరోపించారు. ఈ కేసులకు ఆర్థిక సహాయం కూడా అదే వర్గం నుండి వచ్చినదని తెలిపారు. రెడ్డి కులానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు బీసీల తరఫున సానుభూతి ప్రకటించకపోవడం బాధాకరమని బత్తుల మహేందర్ యాదవ్ అన్నారు. ఇకపై ఎన్నికల్లో పోటీచేసే రెడ్డి నాయకులకు బీసీల ఓట్లు అడిగే హక్కు లేదని, బీసీలంతా ఐక్యంగా కలిసి వారిని రాజకీయంగా బహిష్కరించాలని పిలుపునిచ్చారు.అగ్రకులాలైన బ్రాహ్మణులు, వైష్యులు, వెలమలు, కమ్మలు వంటి వర్గాలు బీసీలపై కేసులు వేయకపోయినా రెడ్లే ఎందుకు వేశారనే ప్రశ్న ప్రతి బీసీ మనసులో





తలెత్తుతోందని పేర్కొన్నారు. రెడ్డి కులం చేసే రాజకీయ కుట్రలను బీసీలు క్షేత్ర స్థాయిలో ఎదుర్కోవాలని, ఇకపై వారికి ఓట్లు వేయకూడదని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులు కిషన్ రెడ్డి, రామచందర్ రావు వంటి వారు గవర్నర్‌ను కలసి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించమని ఒక్కసారి కూడా అడగలేదని విమర్శించారు. రాష్ట్రంలో బీసీల పెద్ద ఉద్యమం జరుగుతున్నా బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పందించకపోవడం విచారకరమని, కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది రెడ్డి నాయకులు కూడా బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరించారని అన్నారు. ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు సంతృప్తికరంగా లేవని, ఆయన ధోరణి బీసీలకు అన్యాయం చేసినట్టుగా ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ గవర్నర్ జిస్టు దేవ్ వర్మపై బీజేపీ కుట్రలు ప్రభావం చూపాయని ఆరోపించారు. బీసీలకు ద్రోహం చేసిన రాజకీయ పార్టీలను బహిష్కరిస్తామని బీసీ సంక్షేమ సంఘం హెచ్చరించింది జై బీసీ జై జై బీసీ" నినాదాలతో కార్యక్రమాన్ని ముగించారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నూనె మల్లేశం, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మొగిలి కరుణాకర్, అర్బన్ మండల అధ్యక్షుడు పార్వతి మహేశ్, వాసం మల్లేశం యాదవ్, ముర్గం అంజయ్య, నక్క కొమురయ్య శీలం శ్రీనివాస్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# క్రిస్టల్ కాటన్ సీడ్స్ ఆధ్వర్యంలో 369 పత్తి క్షేత్ర ప్రదర్శన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల వేములవాడ మండలం మారుపాక గ్రామంలో క్రిస్టల్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు ముధం శ్రీకాంత్ పత్తి క్షేత్రంలో శుక్రవారం రోజున క్షేత్ర ప్రదర్శన జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాలను సైతం తట్టుకొని అధిక దిగుబడిని ఇస్తుందని చూసిన రైతులు చెట్టుకు సుమారు 50 నుండి 70 కాయలు వరకు ఉన్నాయని సుమారు ఎకరానికి 12 నుండి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో క్రిస్టల్ కంపెనీ ప్రతినిధి టీబీమ్ మనోహర్ రెడ్డి ఎఫ్ఓ అశోక్ రెడ్డి శ్రీలత ట్రేడర్స్ వేములవాడ శ్రీనివాస్ తదితర డీలర్లు మరియు రైతులు పాల్గొనడం జరిగింది పత్తి క్షేత్రాన్ని చూసి రైతులందరూ చాలా సంతోషం వ్యక్తం చేశారు వచ్చే సంవత్సరం క్రిస్టల్ సిసిఎహెచ్ 369 మేము కూడా వేస్తామని రైతులందరూ తెలిపారు



## రాజన్న ఆలయ అన్నదానం ట్రస్టుకు మూడు లక్షల రూపాయలు విరాళంగా అందజేత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ రాజన్న ఆలయ అన్నదానం ట్రస్టుకు మూడు లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. సిరిసిల్లకు చెందిన జోగిని పెల్లి స్రవంతి వెంకట కిరణ్ గార్ల కుటుంబ సభ్యులు ఈ విరాళాన్ని ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవికి చెక్కు రూపంలో అందజేశారు. వారి వెంట ఆలయ ఏఈఓ బ్రహ్మన్న శ్రీనివాస్ అకౌంటు అడ్వైజర్ ఆగమరావు ఆలయ ఉద్యోగులు ఉన్నారు. రాజన్న ఆలయ అన్నదాన ట్రస్టుకు 1,11,111 రూపాయల విరాళం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని అన్నదాన ట్రస్టుకు హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన నీలగిరి శంకరరావు కుటుంబ సభ్యులు రూ.1,11,111 విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు ఈ సందర్భంగా ఆలయ డీ.ఈ. రఘునందన్ ఏఈఓ. శ్రావణ్ కుమార్ ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం భక్తులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు.

## బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేని పాలక పార్టీలు

- రాజ్యాంగం లోని షెడ్యూల్ తొమ్మిదిలో బీసీ రిజర్వేషన్లను తక్షణమే చేర్చాలి
- బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతకై ఉద్యమాలే శరణ్యం
- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బీసీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు కల్పించడంలో పాలక పార్టీలకు చిత్తశుద్ధి లేదని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం అని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంపై స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జబ్బర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 56% బీసీలు ఉంటే 42% రిజర్వేషన్లు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా జీవో 9 తీసుకువచ్చి పూర్తి చట్టబద్ధత లేకుండా స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చి న్యాయస్థానంలో నిలబడకుండా చేసిందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అగ్రవర్ణాలకు ఇచ్చిన ప్రాధాన్యత ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే బీసీలకు ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. బీసీ రిజర్వేషన్లను రాజకీయ లబ్ధి కోసమే ఉపయోగించుకుంటున్నారు తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణాలు అగ్రకులాలు చట్టసభలను శాసిస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సామాజిక తరగతులను అణిచివేస్తున్నారని వారికి అండగా పాలక పార్టీలు పనిచేస్తున్నాయని ఈ క్రమంలో బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఆ కుట్రలో భాగంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు అంటూ కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని ఇలాంటి బీసీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్ల సాధనకై రాజకీయాల కతీతంగా ఉద్యమించడమే ఏకైక శరణ్యమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో బీసీ రిజర్వేషన్లను చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికలను సంవత్సరాల తరబడి వాయిదా వేసి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ స్థానికంగా ప్రజలు అనేక సమస్యలతో సతమతమయ్యే విధంగా చేస్తున్నారని అందుకని తక్షణమే బిసి రిజర్వేషన్ల పై విధించిన హైకోర్టు స్టేను ఎత్తివేయించి స్థానిక ఎన్నికలను నిర్వహించే విధంగా తగిన చర్యలను చేపట్టాలని లేకపోతే ప్రజా ఆగ్రహానికి తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశం లో నరసింహులు, సదానందం, బాల్ సింగ్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దగ్ధం బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో...

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

హైకోర్టు బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడంపై బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ చౌక్ లో రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ , రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని తీర్మానం అసెంబ్లీలో చేసి గవర్నర్ దగ్గర బిల్లు పంపి జీవో నెంబర్ 9ని రిజర్వేషన్ పెంచుతూ ఇవ్వడం దీనిపై రెడ్డి జాగృతి సంఘం వాళ్లు కోర్టుకు వెళ్లడం దారుణం యావత్ బీసీలను అవమానించినట్లే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం కల్పిస్తే ఏ బీసీ సంఘం గానీ ఏ బిసి నాయకుడు గాని కోర్టుకు వెళ్లలేదు 8% లేని వాళ్లకు 10% రిజర్వేషన్లు ఇచ్చినా కూడా బీసీ సంఘాలు ఆందోళనలు చేయలేదు 52% పైగా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో కల్పిస్తే రెడ్డి జాగృతి సంగం కక్షతో కోర్టులో కేసు వేసి బీసీల నోట్లో మన్ను కొట్టారు యావత్ బీసీలందరూ ఒకటై మండల కమిషన్ రిజర్వేషన్ల కొరకు ఏ విధంగా అయితే ఉద్యమాలు చేసినారు తిరిగి ఈరోజు అలాంటి ఉద్యమాలు చేయాలని బీసీ సంఘాల పక్షాన కోరుతున్నాం 52 శాతం ఉన్న బీసీలందరూ ఒకటైతే 10 శాతం లేని అగ్రవర్ణాలు ఇకముందు ఏ ఎన్నికలలో కూడా గెలవరు బీసీల ఓట్లతో ఎన్నికలలో గెలిచిన అగ్రవర్ణాల వారు బీసీలను అణుగతొక్కుతున్నారు దీనిని యావత్ బీసీలందరూ గమనించాలని బీసీ



సంఘాల పక్షాన కోరుతున్నాం.. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు విద్యార్థి సంఘం అధ్యక్షులు నారోజు రాకేష్ చారి , యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల అంజయ్య గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ , జిల్లా ఉపాధ్యక్షులు మంతెన కిరణ్ , బోయిని ప్రశాంత్ బియ్యం తిరుపతి , జివస్ ఆనంద్, కుసుంబ ఆదర్శ్ గంగిపల్లి అరుణ దేవరకొండ సంతోషి లక్ష్మి మరియు బీసీ సంక్షేమ మరి అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టిబొమ్మ దహనం





- నీల నాగరాజు,సాప శివరాములు
- బీసీ విద్యార్థి,సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టే ను నిరసిస్తూ బీసీ వ్యతిరేఖుల దిష్టిబొమ్మను జిల్లా కేంద్రం మున్సిపల్ ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహము నుండి ర్యాలీగా బయలుదేరి నిజాంసాగర్ చౌరస్తా వద్ద దహనం చేసి ఆందోళనల నిర్వహించండి జరిగింది. బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదన్నారు.కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేరిస్తే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావు అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలన్నీ డ్రామాలాడుతున్నాయి.ఒక పార్టీ మీద ఇంకొక పార్టీ నెపం నెట్టడమే తప్ప బీసీలకు నిజమైన మద్దతు ఇవ్వడం లేదన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కింది నుంచి పై కోర్టుల వరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ ఆమోదించి ఉంటే రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే వచ్చే అవకాశం లేదని ఇదే విషయం హైకోర్టులో జరిగిన వాదన సందర్భంగా అసెంబ్లీలో చేసిన చట్టానికి గవర్నర్ ఆమోదం ఉందా అని రాష్ట్ర హైకోర్టు పదేపదే ప్రశ్నించింది అని ఒకవేళ గవర్నర్ ఆమోదం కనుక ఉంటె రాష్ట్ర హైకోర్టులో స్టే వచ్చేది కాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం ఎందుకు బాధ్యత తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నప్పటికీ బిజెపి నేతలు బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నర్ను కలిసి ఉంటే గవర్నర్ సానుకూల నిర్ణయం తీసుకునే వారనీ, బిజెపి ఇదేమి చేయకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని అనడం సిగ్గుచేటు అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని ఒక పార్టీపై ఇంకొక పార్టీ నెట్టు వేసుకుంటూ బీసీలను బలి పశువులు చేశారని వారు మండిపడ్డారు. అగ్రవర్ణాలు ఎలాంటి పోరాటాలు చేయకున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చడానికి ఎందుకు నిరాకరిస్తున్నారని మండి పడ్డారు.రాబోవు రోజుల్లో బీసీ రిజర్వేషన్లే ధ్యేయంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంబాల్ లక్ష్మణ్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు గుడిసె యాదగిరి, మోహణాచారి,అబ్దుల్ అజీజ్,నారాయణ రావ్,రమేష్,వెంకట్,నాగభూషణం,నర్సయ్య,కొత్తపల్లి మల్లన్న,గైని రాజ్, ఎల్లయ్య, ఈశ్వర్, బోలేశ్వర్, లక్ష్మణ్,నారాయణ,బాను తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న లడ్డు వివాదంపై స్పందించిన ఆలయ ఈఓ.రమాదేవి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దక్షిణకాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి లడ్డూలు దుర్వాసన వస్తున్నాయని ఆయా మాధ్యమాల్లో వైరల్ గా మారిన వార్తలను భక్తులెవరు విశ్వసించవద్దని ఆలయ ఈవో రమాదేవి స్పష్టం చేశారులడ్డు వివాదంపై ఆలయ ఇవో క్లారిటీ ఇచ్చారు. భక్తులు కొనుగోలు చేసిన లడ్డూల నుంచి ఎలాంటి దుర్వాసన వెదజల్లడం లేదని, కేవలం విక్రయ కేంద్రం బయట ఉన్న పాత లడ్డు డబ్బాల నుండి వస్తున్న వాసనను భక్తులు లడ్డూల నుండి వస్తున్నట్టు పొరపాటు పడినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని అన్నారు కొంతమంది ఉద్దేశ పూర్వకంగానే ఆలయ ప్రతిష్ఠ దెబ్బతీయాలనే కోణంలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి చర్యల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు.లడ్డూల అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం తో పాటుగా లడ్డూల నాణ్యత ప్రమాణాల కొలమానం కొరకు ఫుడ్ సేఫ్టీ అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు.ఆలయ అభివృద్ధి పనులు జోరందుకున్న నేపథ్యంలో ఆలయ ప్రతిష్ఠను భక్తుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా చూడాలని తెలిపారు ఇచ్చట ఆలయ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.



## జిల్లాస్థాయి వాలీబాల్ జట్టుకు మైనారిటీ విద్యార్థులు ఎంపిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర గురుకుల పాఠశాల ఎల్లారెడ్డికి చెందిన నలుగురు విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రఫత్ తెలిపారు. గురువారం గాంధారి మండలం పెట్ సంగెం గ్రామంలో నిర్వహించిన ఎంపిక పోటీలో చక్కటి ప్రదర్శన చూపారన్నారు. అక్రమ్ అండర్ 14 విభాగంలో, షేక్ అయాన్ ప్రణదీప్ గౌడ్, మహమ్మద్ అనాస్ లు అండర్ 17 విభాగంలో ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులతో పాటు పిఈటి జ్ఞానేశ్వర్ ను ప్రిన్సిపల్ రఫత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజ్, మంజూర్ ఖాన్, ప్రవీణ్ కుమార్ దత్తాత్రేయ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం సన్మానించిన చిదురాల రాం మోహన్

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

విదేశీ పర్యటన ముగించుకొని విజయ వంతంగా కరీంనగర్ వచ్చిన జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం ను చిదురాల రాం మోహన్ స్వాగతం పలికినారు. కార్యక్రమంలో బొకే ఇచ్చి శాలువతో సత్కరించారు చిదురాల రాంమోహన్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇంకా ఎన్నో గొప్ప పదవులు రావాలని అందరితోని ఆప్యాయతగా ప్రేమతో ఉండాలని తెలియజేశారు



## ఆస్తిపై కన్నేసి అక్రమ సంబంధం పెట్టుకొని భర్త ముందే అసభ్య ప్రవర్తన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆస్తిపై కన్నేసి అక్రమ సంబంధం పెట్టుకొని భర్త ముందే చేయి పట్టుకొని నిన్ను పెళ్లి చేసుకుంటా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో నన్ను ఎవరు ఏమి చేయరనీ గొల్లపల్లి గ్రామానికి చెందిన రుద్ర బోయిన అంజయ్య అన్నాడని గొల్లపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు జీర్ల సాయిలు సుమలత ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంఘటన కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం నిన్న గొల్లపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామానికి చెందిన భార్య భర్తలు జీర్ల సాయిలు భార్య సుమలత మీడియాతో మాట్లాడుతూ నిన్న ఉదయం భార్యాభర్తలను కలిసి కామారెడ్డికి పని కోసం గొల్లపల్లి గ్రామం నుండి బైక్ పై వెళుతుండగా గొల్లపల్లి గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న రుద్ర బోయిన అంజయ్య భర్త ముందే భార్య చేతును పట్టుకొని నిన్ను పెళ్లి చేసుకుంటా, నీ ఆస్తి మొత్తం నాకు కావాలి అంటూ ఇష్టం వచ్చినట్లు కొట్టడమే కాకుండా బూతు మాటలు తిడుతూ ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అన్నాడని , అతనితో గత రెండు మూడు సంవత్సరాల క్రితం కూడా గొడవలు కూడా కావడం జరిగిందని అప్పటినుండి ఎవరి జోలికి , ఎవరు వెలవద్దని నలుగురు సమక్షంలో పేపర్ కూడా రాసుకోవడం జరిగిందని, కావాలని నిన్న మళ్ళీ గొడవ పడడం జరిగిందని, మా యొక్క ఆస్తి పైన అతను కన్నేసి ఆస్తికోసం మా భార్య భర్తలను చంపుతానని బెదిరిస్తున్నాడని అతనితో మాకు ప్రాణహాని ఉందనీ, భార్యాభర్తల మధ్యల చిచ్చు పెడుతున్న రుద్రబోయిన అంజయ్య పైన కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.



# దొంగ సొత్తును కొనుగోలు చేసిన నిందితునికి జైలు శిక్ష జరిమానా విధింపు

**దొంగ సొత్తును కొనుగోలు చేసిన నిందితునికి 6 నెలల జైలు శిక్ష లేదా 3000 రూపాయల జరిమానా విధింపు. నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర.**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

17 జులై 2020 నాడు ఫిర్యాదుదారుడు ఈడెం శివకుమార్, తండ్రి బస్వంత్, వయసు 26 సంవత్సరాలు, బిచ్కుంద గ్రామం. ఫిర్యాదుదారుని తల్లి ఈడెం పోచవ్వ, వయసు 60 సంవత్సరాలు, తేది 17 జూలై 2020 న బిచ్కుందలోని తన ఇంటి నుండి మధ్యాహ్నం సమయంలో జాకెట్ పీసులు కొనుటకు బిచ్కుందలోని మెయిన్ రోడ్డులోని బాలాజీ స్వీట్ హౌస్ ఎదురుగా వెళ్లినపుడు, గుర్తు తెలియని వ్యక్తి "నీ బ్యాంకులో పింఛన్ డబ్బులు వచ్చాయి" బ్యాంకు అంటూ మాయమాటలతో పక్కనున్న సందులోకి తీసుకెళ్లి, ఆమె మెడలోని సుమారు 1 తులం బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. బాధితురాలు కేకలు వేయగా నిందితుడు అక్కడి నుండి పారిపోయినాడు. ఈ విషయమై ఫిర్యాదుదారుడు బిచ్కుంద పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది. పరిశోధనలో భాగంగా చుట్టుపక్కల వారిని విచారించగా ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో, చుట్టుపక్కల ఉన్న అన్ని సీసీ కెమెరాలను పరిశీలించగా వచ్చిన ఆధారాలు మరియు పాత నేరస్తుల కదలికల ఆధారంగా పెద్ద ఎడిగి గ్రామానికి చెందిన వాగ్మా రే దిగంబర్, తండ్రి రామచందర్, పెద్ద ఎడిగి గ్రామం అనే వ్యక్తిని అరెస్ట్ చేసి విచారించగా, అతడు బంగారాన్ని మాయమాటలతో దొంగిలించి, ఆ బంగారాన్ని పెద్ద ఎడిగి గ్రామానికి చెందిన సుబ్బుర్ వార్ తుకారాం, తండ్రి లక్ష్మణ్ (కిరాణషాప్ఓనర్)కి అమ్మినట్లు తెలిపాడు. దొంగ సొత్తు కొనుగోలు చేసిన వ్యక్తి సుబ్బుర్ వార్ తుకారామ్‌ను కూడా అరెస్ట్ చేసి, ఇద్దరిపై కోర్టులో అభియోగపత్రం సమర్పించ డమైనది. నిందితుడు వాగ్మా రే దిగంబర్, తండ్రి రామచందర్ మరణించడంతో, కేసులో సాక్షులను విచారించి, సాక్ష్యాదారాలను పరిశీలించి, దొంగ సొత్తు కొనుగోలు చేసిన వ్యక్తి సుబ్బుర్ వార్ తుకారాం, తండ్రి లక్ష్మణ్ పై కేసు రుజువైనందున, బిచ్కుంద జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె. వినీల్ కుమార్ 6 నెలల జైలు శిక్ష లేదా ?3000 జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. పోలీస్ తరఫున వాదన వినిపించిన అసిస్టెంట్ పిపి రాజేష్ గౌడ్ ఈ కేసును సరియైన పద్ధతిలో విచారణ చేసిన అప్పటి బిచ్కుంద ఎస్‌హెచ్‌ఓ పి. సాయన్న ని, ప్రస్తుత బిచ్కుంద ఎస్‌హెచ్‌ఓ ఎ. మోహన్ రెడ్డి ని, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సీడీవోలు పవన్ కుమార్ మరియు సాయిబాబా లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.



# కరీంనగర్

## వేములవాడ లడ్డూ ఘటనపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆరా

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



ఘటనకు సంబంధించిన సమగ్ర విషయాలు అందజేయాలని టెంపుల్ అధికారులకు ఆదేశం వేములవాడ రాజన్న ఆలయంలో లడ్డు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలిపిన టెంపుల్ ఈఓ రమాదేవి లడ్డూపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులకు లేఖ రాసినట్టు స్పష్టీకరణ ఎక్కడా ఎటువంటి లోపం జరగలేదని వెల్లడి. అయినా భక్తుల మనోభావాలను గౌరవించే ప్రక్రియలో భాగంగా కీలక చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడి ఎటువంటి తప్పిదాలు జరగొద్దని జాగ్రత్తగా ఉండాలని మంత్రి కొండా సురేఖ కీలక సూచనలు. ఆలయ ప్రతిష్టకు సంబంధించిన వ్యవహారాల్లో తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డర్ అని తెలిపారు

## రైతు సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతిపత్రం

**రైతు సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షులు చిలుక పెంటయ్య**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి





రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి ఎమ్మార్వోకి రైతు సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షులు చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు కేంద్రలు తొందరగా ఏర్పాటు చేయాలి అని చందుర్తి మండల కేంద్రం లో ప్రభుత్వ స్థలం మోత్కురావుపెట్ వెళ్లే దారి హనుమండ్ల ఆలయం వద్ద మరియు కాకుల గుట్ట వద్ద బోడగుట్ట దగ్గర వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మరియు ఐకెపి సహకార సంఘం రెండు కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అల్పపిడనం ఏర్పాటుతు భారీ వర్షాలు కురుస్తున్నవి కాబట్టి తొందరగా కొనుగోలు చేయాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి అని తెలియజేశారు రెండు కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వర్షాలు ఎప్పుడు వస్తున్నావో తెలియడం లేదని సంబంధిత అధికారులందరూ రైతులకు కొనుగోలు ఏర్పాటు చేయాలని చిలుక పెంటయ్య వినతిపత్రం చిలక పెంటయ్య అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు ఈ కార్యక్రమంలో నాలమాస్ రవీందర్ రెడ్డి లక్కర్స్ రాజేశం మర్రి రెడ్డి రామారావు మర్రి రాములు మర్రి లక్ష్మణ్ బత్తుల శ్రీను శంకర్ తిప్పని ప్రభాకర్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

# సిఐటియు అనుబంధ వేములవాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ యూనియన్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం అశోక్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం వేములవాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ యూనియన్ మహాసభల పోస్టర్ ను స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఆవిష్కరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 14 15 తారీకులలో రంగారెడ్డి జిల్లాలోని తుర్కయ అంజలి మున్సిపల్ లో రాష్ట్ర మహాసభలు జరుగుచున్నవని అన్నారు 14 వ తారీఖు నాడు తుర్కయంజాల్ మున్సిపల్ లో భారీ బహిరంగ సభ ఉంటుందని ఆ యొక్క బహిరంగ సభలో సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు అనంతరం రెండు రోజులపాటు అక్కడే మహాసభలు జరుగుతాయని ఈ యొక్క మహాసభలలో గత మూడు సంవత్సరాలలో కార్మికుల పోరాటాలు సాధించుకున్న హక్కులు చర్చించి రాబోయే మూడు సంవత్సరాల కాలంలో సాధించు కోవాల్సిన హక్కుల కోసం ప్రణాళికలు వేసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు కావున ప్రతినిధులుగా ఎన్నికైన సభ్యులు రెండు రోజులపాటు ఉండి మహాసభను విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ వేముల పట్టణ అధ్యక్షులు సరిపల్లి నరేష్ కార్యదర్శి దుబ్బలచ్చయ్య ఉపాధ్యక్షులు వావిలాల లక్ష్మి గుడిసె మల్లేశం సావనపల్లి శీను కమిటీ సభ్యులు కుమ్మరి రాము చింతలపాలెం అనిల్ చింతల పాలెం శీను జంగరాజు తదితరులు పాల్గొన్నారు.





## సమాచార హక్కు చట్టం ను పారదర్శకంగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:









సమాచార హక్కు చట్టం 2005 ని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్టిఐ 2005 వారోత్సవాలలో భాగంగా అన్ని జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు మరియు డివిజన్ ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల ఆర్టిఐ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆర్టిఐ చట్టం వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలను మరియు చట్టం అమలు తీరు, ఆర్టిఐ చట్టంలో ఉన్న అంశాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో పారదర్శకత, జవాబుదారీ తనం ను పెంపొందించేందుకు ఆర్.టి.ఐ చట్టం తీసుకు తీసుకువచ్చారని ఆర్టిఐ చట్టం లక్ష్యాన్ని నెరవేర్చేలా అన్ని కార్యాలయాల పిఐఓ లు ప్రజలు అడిగిన సమాచారాన్ని ఎలాంటి దాపరికం లేకుండా నిర్ణీత సమయంలో నిర్ణీత పద్ధతిలో అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టిఐ చట్టం అమలును ఆర్టిఏ చట్టం మార్గదర్శకాలు ప్రకారం అమలు చేస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, జిల్లా అన్న కలెక్టర్ లోకల్ బాడీ చందర్ నాయక్, డిఆర్ఓ మధు మోహన్, ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, సెక్షన్ ఆఫీసర్స్, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పిఐఓ లు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకే రోజులో 42 మందికి కోర్టు శిక్షలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



ల్లాలో మద్యం సేవించి వాహనం నడపడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతోంది. కొంతమంది మద్యం మత్తులో వాహనం నడిపి స్వయంగా ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరి నిర్లక్ష్యం కారణంగా నిరపరాధులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి ఘటనల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, భావోద్వేగంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. పట్టుబడిన వాహనదారులను కోర్టులో ప్రవేశపెట్టి, న్యాయమూర్తుల ఎదుట హాజరుచేయడం ద్వారా జైలు శిక్షలు లేదా జరిమానాలు విధించడం జరుగుతోంది. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు మొత్తం 42 మందికి శిక్షలు విధించింది:దేవునిపల్లిలో 4 మందికి జైలు శిక్ష (4 మందికి 1 రోజుల జైలు మరియు ?1000 జరిమానా ఒక్కొరికి), కామారెడ్డి లో 2 మందికి జైలు శిక్ష (2 మందికి 1 రోజుల జైలు మరియు ?1000 జరిమానా ఒక్కొరికి), సదాశివనగర్ %ూా% లో ఒక వ్యక్తికి 1 రోజు జైలు ం ?1000 జరిమానా, మాచారెడ్డి లో ఒక వ్యక్తికి 1 రోజు జైలు ం ?1000 జరిమానా, కామారెడ్డి%శ్రీ% పట్టణంలో 13 మంది, దేవునిపల్లి లో 15 మంది, బీబీపేట్ , భిక్నూర్ %ు% దోమకొండ పిఎస్ లో 2 మంది ఒక్కొరిగా మొత్తం: 34 మంది, ?34,000 జరిమానా విధించడం జరిగింది. కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూలి, మద్యం సేవించి వాహనం నడపకూడదని పిలుపునిచ్చారు. "మీ కుటుంబ సభ్యుల భద్రతను, ఇతరుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని ఎవరూ మద్యం సేవించి వాహనం నడపరాదు. మీ నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు, మరికొందరు వికలాంగులై జీవితాంతం బాధపడుతున్నారు. ఇకనైనా ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించి మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదు. మీరు గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే కామారెడ్డి జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం" అని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా కామారెడ్డి పోలీసులు నిరంతరం చర్యలు చేపడుతున్నారని, మద్యం సేవించి వాహనం నడిపే వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజల ప్రాణాలు కాపాడడమే పోలీసులు చేపడుతున్న ప్రతి చర్య వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశమని ఎస్పీ వివరించారు.

## అనుపురం కోడిముంజ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస ఉత్సవాలు

**వేములవాడ ఐసీడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి సెక్టర్ పరిధిలో అనుపురం కోడిముంజ అంగన్వాడి కేంద్ర ంలలో పోషణ మాస ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించారు మరియు పోషణ పదార్థాల గురించి వివిధ రకాల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది మరియు పోషణ మాస ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కోడిముంజ ఏఎన్ఏం జయ ఆశా వర్కర్ ఆంగన్వాడి టీచర్లు విమల ఉజ్వల లక్ష్మి ఆయలు ఏఎల్ఏంఎస్సీ కమిటి సభ్యురాలు కిషోర బాలికలు పిల్లలు తదితరులు పాల్గొనడం జరిగింది

## బాధిత కుటుంబాన్ని పరామర్శించినబీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన కంకణాల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజి ఎంపీటీసీ ఐలవేణి రాజేందర్ గుడిసె దేవరాజు క్రాంతి విజయ్ రవి తదితరులు పాల్గొన్నారు




# నైతికత లేని మాటలు

**- సంతోష్, శేఖర్...**

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

చెన్నూరు శ్యాసనసభ్యులు, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ లపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకుడు రవి కుమార్ పై మందమర్రి కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా మందమర్రి ప్రెస్ క్లబ్ వేదికగా నిర్వహించిన సమావేశంలో సట్ల సంతోష్, మూదరపు శేఖర్ లు మాట్లాడారు. కాంగ్రెస్ కండువ కప్పుకున్న రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచరుడు అని ఆరోపించారు. చెన్నూరు పట్టణ మాజీ నాయకులు నేతృత్వంలో మంత్రి కుటుంబం పై రాజకీయ గుర్తింపు కోసం రవి కుమార్ ఆరోపణలు చేశారని అన్నారు. మానవత్వం ఉన్న గొప్ప వ్యక్తులైనా పెద్దల పై విమర్శలు చేయడం మానసిక వికలాంగుల సంస్కృతి అని అన్నారు. కోటానుకోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాకా కుటుంబ పై బురద చల్లే ప్రయత్నం చేసిన రవి కుమార్ కు ప్రజలు బుద్ధి చెప్పడం కాయం అని అన్నారు. రవి కుమార్ కు కాంగ్రెస్ పార్టీలో అసలు సభ్యత్వం లేదని రవి కుమార్ వెనుక ఉన్న స్వార్థ నాయకులు ఆడుతున్న డ్రామా అని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆకారం రమేష్, ఎస్. ఉదయ్, కిరణ్, జావీద్, శశిధర్, రమేష్, ఇతర యువ నాయకులు



# జనక్ ప్రసాద్ ఆశయానికి అనుగుణంగా పని చేస్తా

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

ఐ.ఎన్.టి.యూ.సి కేంద్ర కమిటీలో డిప్యూటీ జనరల్ సెక్రటరీగా సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కనిస వేతనాల బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ చేతుల మీదిగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్, కంపెల్లి సమ్మయ్య లకు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ నాయకుల ఆదేశాలతో కార్మికుల సమస్యల పై పోరాటం చేస్తానని అన్నారు. దేవి భూమయ్యా, రామ్ శెట్టి నరేందర్, పానుగంటి వెంకటస్వామి, శంకర్ రావు లకు సహకారం మరువలేనిదని ప్రకటన ద్వారా తెలిపారు..

